నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 26, నవంబర్ 2022 16 పేజీలు



# ఓటర్ సవరణ, నమోదును సద్వినియోగం చేసుకోండి

2లో...

**భువనగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్ నమోదుపై ఈ నెల 26,27 తేదిలతో పాటు డిసెంబర్ 3,4 తేదిల్లో స్పెషల్ సమ్మరి రీజన్ నిర్వహించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, ఎవెన్యు అధికారులు



పల్లెల్లో రెండో విడత కంటి వెలుగు ప్రారంభం

గతంలో పరీక్షలతోనే సరిపెట్టిన ప్రభుత్వం

ఈ సారైనా శస్త్ర చికిత్సలు జరిగేనా

ఎదురుచూస్తున్న బాధితులు

# కంటికి.. వెలుగొచ్చేనా..?

**ప్రభాతవార్తప్రతినిధి, నల్లగొండ :** కంటిచూపు మందగించిన బాధితులకు తెలంగాణ సర్కారు మెరుగైనా వైద్య సేవలందించేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం క్యాంపులు నిర్వహించి, పరీక్షలు చేసి, అసరమైనా వాళ్లకు కళ్ల అద్దాలు ఉచితంగా అందజే యడంతో పాటు పూర్తి గా చూపు మంద గించిన వారికి శస్త్ర చికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకుంది.

మొదటి విడతలో ఆశించినంతగా బాధితులకు సేవలందించకుండానే కార్యక్రమాన్ని సర్కారు ముగించింది. తిరిగి ఈ కార్యక్రమానికి ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చేలా ఏర్పాట్లు చేసింది. 2018 ఆగష్టులో తెలంగాణ సర్కారు తొలిసారి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించింది. పల్లె, పట్టణాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడంతో పరీక్షలు చేయించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చూపు లోపం ఉన్న వారికి అక్కడే కళ్లఅద్దాలను అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమున్న వారికి చేయిస్తామని చెప్పి, బాధితులకు ఆపరేషన్‌లు చేయించే దిశగా చర్యలు తీసుకోలేదని అప్పట్లో విమర్శలు



2లో..



2లో...

# తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

**నిడమనూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముఖ్య మంత్రి కెసిఆర్‌తోనే సాధ్యమని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకూ గురి కావద్దని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బంకాపురం గ్రామంలో నూతన గోపాలమిత్ర, గ్రామపంచాయతీ భవనాలతో పాటు వైకుంఠదామాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రజలకు అన్ని రకాల సేవలను అందించేందుకు ప్రాధాన్యతా క్రమంలో ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మనమంతా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర మ్‌న్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రాజేశ్వరి, పిఎసిఎస్ చైర్మన్ కెవి రామారావు, స్థానిక సర్పంచ్ శోభ సత్యనారాయణ, మన్నెం రంజిత్‌యాదవ్, టిఆర్ఎస్ నాయకు లు మర్ల చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, తహసీల్దార్ ప్రమీల, ఎంపిడివో ప్రమోద్‌కుమార్, బొల్లం రవి, దాత పాంపాటి యాదగిరి సువర్ణ దంపతులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



2 లో..

# నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

కోట్లాది రూపాయల ధనం వృథా

ఎక్కడా కనిపించని కంపోస్టు ఎరువు తయారీ

నిర్లక్ష్యపు నీడలో సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ



16లో...

# స్త్రీలపై హింస, వేధింపుల నిర్మూలనకు కృషి చేయాలి

**భువనగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త :** స్త్రీలు, బాలికల పట్ల జరుగుతున్న హింస, వేధింపుల నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి తనవంతు కృషి అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా

# అర్హులందరికీ ఓటు హక్కు

ఈ నెల 26, 27, డిసెంబర్ 3 ,4 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ : జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 24 ప్రభాతవార్త**

శనివారం, ఆదివారం(నవంబర్ 26,27), తిరిగి డిసెంబర్ 3,4 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి టి.వినయ్ కృష్ణా రెడ్డి



16లో...

## ఓటర్ సవరణ, నమోదును సద్వినియోగం చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి..)

సూపర్‌వైజర్లతో మాట్లాడుతూ ఓటర్ జాబితా, ప్రత్యేక సవరణ, స్పెషల్ సమ్మరి, రివిజన్ 2023లో భాగంగా ఈ నెల 26,27 తిరిగి డిసెంబర్ 3,4 తేదిల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ఈ నాలుగు రోజుల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతీ బూత్ లెవల్ అధికారి సంబంధిత పోలింగ్ కేంద్రానికి ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలని, జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు నుండే ప్రతీ యువతి యువకులను గుర్తించి గరుడ యాప్ ద్వారా లేదా ఫామ్ 6 ద్వారా మోటర్‌గా నమోదు చేయాలని, ఇందుకు బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండినవారిని గుర్తించాలని ఆదేశించారు. అదేవిదంగా ట్రాన్స్ జండర్‌ను గుర్తించి వారిని సైతం ఓటర్ జాబితాలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అలాగే ఇంతకుముందు జాబితాలో ఉన్నవారిని, కొత్తగా నమోదు అయిన వారిని సైతం మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూసుకోవాలని, ఒకవేళ లేనట్లయితే వారి పేర్లు నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ అక్షాంశ, రేఖాంశాలను తప్పనిసరిగా క్యాప్చర్ చేయాలని, సూపర్వైజర్లు ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ప్రతీ సూపర్వైజర్ వారి పరిధిలోని కనీసం 10 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని, అలాగే ఈ.ఆర్.ఓ వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి అర్హత ఉన్నవారందరూ ఓటర్ జాబితాలో నమోదు అయ్యింది లేనిది పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. లాజికల్ ఎర్రర్స్ జాబితాలను ఇంటింటికి తిరిగి పరిశీలించిన మీదటే సూపర్వైజర్లు నివేధిక సమర్పించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకుపోవడానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని, గ్రామాల్లో టామ్ టామ్, మైకిసెట్ల ద్వారా ప్రచారం నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యు అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యు డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఉపేందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిటిఓ సురేష్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

**అనంతగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు టిఆర్ఎస్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా తడి-పొడి చెత్త డంపింగ్ యార్డుల ఏర్పాటుకు అవసరమైన నిధులను మంజూరు చేసింది. పారిశుద్య సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రణాళికాబద్దంగా కార్యాచరణ రూపొందిస్తూ ముందుకు సాగుతుంది. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు పెద్దపీట వేస్తూనే గ్రామాల్లో చెత్తా చెదారం లేకుండా ప్రతి వాడను అందంగా మార్చేందుకు సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే శ్రీకారం చుట్టింది. మొదటి విడతగా పల్లె ప్రగతిలోనే సర్కారు ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థల సేకరణలో ఆలస్యం కావడంతో రెండె విడతలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేసి ఎట్టకేలకు నిర్మాణాలు చేపట్టారు. మండలంలో 19 గ్రామపంచాయితీల్లో పల్లె ప్రగతిలో భాగంగా సెగ్రిగేషన్ షెడ్లను లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించి కాంపోస్టు ఎరువును తయారు చేయుటకు ప్రభుత్వం ప్రతిపాదనలు తయారు చేసి గ్రామపంచాయితీలకు పంపినప్పటికీ వాటిని అమలు చేయడంలో గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం వ్యవహరించడం వలన షెడ్లు విగ్రహాలుగా మిగిలిపోయాయి.

తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్టుగ ఎరువును తయారు చేసి అమ్మకం ద్వారా గ్రామపంచాయితీ ఆదాయాన్ని పెంచాలని ప్రభుత్వం భావించగా మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో కూడా తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఎరువును తయారు చేయకపోవడం గమనార్హం.

తడి పొడి చెత్తను స్వీకరించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామపంచాయితీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లను, మల్టీపర్పస్ వర్కర్లను ఇచ్చినప్పటికీ తడి పొడి చెత్తను మొత్తాన్ని ఒకే దగ్గర వేసి తగలబెట్టడంతో దాని నుండి వచ్చే పొగతో రహదారులపై వెళ్తున్న ప్రయాణీకులు ఇబ్బందులు పడుతూ పలు విమర్శలు చేస్తున్నారు.

మండలంలోని ఖానాపురం అనుబంధ గ్రామమైన అజ్మీరతండాలో సెగ్రిగేషన్ షెడ్డు వద్ద రెండు, మూడు మండలాలకు సంబంధించిన అధికారులతో కాంపోస్టు ఎరువు తయారీకి సంబంధించిన శిక్షణ ఇచ్చినప్పటికీ నేటి వరకు ఏ గ్రామపంచాయితీలో కూడా తడి పొడి చెత్తను వేరు చేయడం కానీ కాంపోస్టు ఎరువు తయారు చేయడం కానీ కాంపోస్టు ఎరువు తయారు చేయడం కానీ జరగడం లేదనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా ప్రభుత్వం,

అధికారులు స్పందించి సెగ్రిగేషన్ షెడ్లను పూర్తి స్థాయిలో వినియోగించి గ్రామపంచాయితీలకు ఆదాయాన్ని పెంచి గ్రామాభివృద్ధికి పాల్పడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# హింస లేని సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి

### మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**సూర్యాపేట, నవంబర్ 25, ప్రభాతవార్త:**

హింస లేని సమాజ స్థాపన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. నవంబర్ 25 న జరిగే హింస వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10 న జరిగే మానవ హక్కుల దినోత్సవం వరకు ఐద్వా ఆధ్వర్యంలో జరుగుతున్న సెమినార్లలో భాగంగా 25.11.2022 రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో గల సాక్షి శ్రీ జూనియర్ కళాశాలలో మహిళలపై జరుగుతున్న హింస అరికట్టాలి అనే అంశంపై ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఏలుగూరి జ్యోతి అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్‌కి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు, పురుషులతో సమానంగా చదువుతూ, అన్ని రంగాల్లో పనిచేస్తూ ముందుకు పోతున్న ఇంకా వివక్ష కొనసాగడం దుర్మార్గమన్నారు. స్త్రీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా హింస ఎదుర్కొంటున్నారని అన్నారు. నూటికి 40 శాతం మంది స్త్రీలు గృహ హింస ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్యసమితి గణాంకాలు తెలుపుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి సంవత్సరం హింస వ్యతిరేక దినోత్సవాన్ని స్త్రీల హక్కుల పరిరక్షణ దినంగా పాటించాలన్నారు. మహిళలు చిన్నపిల్లలపై దాడులు హత్యలు అత్యాచారాలు హింస పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కర్ణాటక, బీహార్, అస్సాం, తెలంగాణ, మిజోరాం ,నాగాలాండ్ రాష్ట్రాల్లో గృహహింస రోజు రోజుకు పెచ్చురిల్లి పోతుందన్నారు. హింస లేని సమాజాన్ని తీసుకురావడం కోసం ప్రభుత్వాలు తమ మేనిఫెస్టోలో సరైన విధానాలను పొందుపరచవాలన్నారు. ప్రభుత్వ విధానాల్లో, పురుషుల ఆలోచన విధానాల్లో మార్పులు వచ్చినప్పుడు మాత్రమే మహిళలకు హింసలేని సమాజాన్ని స్థాపించడానికి అవకాశం ఉందన్నారు. విద్యలో, క్రీడల్లో, సైన్స్ రంగంలో మహిళలు ముందుకు పోతున్నప్పటికీ ఇంకా ఒదిగి ఉండాలనే పితృస్వామ్య భావజాలాన్ని కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఆధునిక యుగంలో మహిళలు పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి మహిళల హక్కులు,చట్టాలు కాపాడుకోవాలని, హింసలేని సమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ విద్యార్థినులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 25 ప్రభాతవార్త :**



మండలంలోని పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర అధికారుల బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయం కల్పిస్తున్న విషయంపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.అర్లప్ప, డాక్టర్ అన్వర్ బాష, మండల విద్యాధికారి బి.లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు, బి.స్వప్న, జి.శ్రీను, ఎలిడిపిఎం వెంకటేశ్వర్లు, సిఆర్‌పిలు సత్తయ్య, నర్సయ్య ఉన్నారు.

## కంటికి వెలుగొచ్చేనా..?

(మొదటి పేజీ తరువాయి..)

వెలువెత్తాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంటికి సంబంధించిన పరికరాలు, మందులు, కళ్ల అద్దాలు లాంటివి పంపిణీ చేయలేదు. మొదటి కంటి వెలుగు కార్యక్రమం కాస్త కంటి తుడుపుగానే సాగింది. వచ్చే యేడాది జనవరి 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తమనే సరికి పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉచిత పరీక్షతో పాటు కంటి అద్దాలు పంపిణీ చేయడంతో ఆర్థికంగా ఎంతో భరోసా కలుగుతుందని ఎదురుచూస్తున్నారు. ఈసారైనా కంటి వెలుగు కార్యక్రమం పేదల కళ్లకు వెలుగు నిస్తుందా అనే అనుమానాలు స్థానికుల్లో కలుగుతుంది. దానిని పూర్తిగా తీసివేసేలా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

## స్త్రీలపై హింస, వేధింపుల నిర్మూలనకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



వ్యతిరేక దినం పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చర్చావేధిక నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీలు, బాలికల పట్ల మానసికంగా ఏ రూపంలో దాడి జరిగినా అది వారి పట్ల హింసేనని జిల్లాస్థాయి లోకల్ కమిటి ద్వారా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళలకు సత్వర సహాయం అందించడం జరుగుతుందని, మహిళా హెల్ప్‌లైన 181 నెంబర్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని, సేవలు తమకు వ్యతిరేకంగా ఉన్న కూడా స్త్రీలు తమ స్వాభిమానాన్ని విడవకుండా సాదికారతతో పరిస్థితులను అధిగమించాలన్నారు. లింగ వివక్ష, హింసలేని సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. రెవెన్యు అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముందు ఆలోచనా విధానం మారాలని, బయట జరిగేది మాత్రమే కాకుండా ఇంటిలో కూడా గమణించాలని మహిళల పట్ల గౌరవం పెంపొందించుకోవాలన్నారు. లింగ వివక్షతతో, భ్రూన హత్యలతో ఈ లోకానికే రాకుండా చేస్తున్నారన్నారు. ఆడ,మగ తేడా లేకుండా ఇద్దరికీ సమాన స్థాయిలో విద్యఅందించాలని ఆస్తిలో సమాన హక్కు అందించాలన్నారు. చర్చ వేదికలో పలువురు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. స్త్రీల హక్కులు రక్షణకు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందని, స్త్రీల రక్షణకు, హక్కులకు చట్ట సభల్లో చర్చ జరుపుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వారిపట్ల వివక్ష, హింస విడనాడే విధంగా ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనవ కలెక్టర్ దీపక్‌తివారి, గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఉపేందర్‌రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఉపాధి కల్పన అధికారి సాహితి, పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, సిడిపిఒలు చంద్రకళ, స్వరాజ్యం, శైలజ, జోత్స్న, వివిధ కార్యాలయాల మహిళా అధికారినీలు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుకు క్యాంపెయిన్

(మొదటి పేజీ తరువాయి..)

ఒక ప్రకటనలో తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ -2023లో భాగంగా ఈ 26,27 తేది లలో డిసెంబర్ 3,4 తేదీలలో పోలింగ్ బూత్ వారీగా నిర్వహించే ప్రత్యేక క్యాంపేయిన్ లో 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు గా నమోదు చేసుకోవాలని అన్నారు.జిల్లాలో 1747 పోలింగ్ స్టేషన్ లలో బూత్ లెవెల్ అధికారులు(బి.ఎల్. ఓ) లు అందు బాటు లో వుంటారని తెలిపారు. జనవరి 1, 2023 నాటికి,ఏప్రిల్ 1,2023,జూలై 1,2023,అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాల వయసు నిండే ప్రతి ఒక్క ఓటర్ ఓటర్ జాబితా లో ఫారం 6 ద్వారా దరఖాస్తు నూతన ఓటర్ గా నమోదుకు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 18 సం.లు నిండిన తర్వాత ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అదే విధంగా నిబ్బు పోర్టల్ ద్వారా,ఓటర్ హెల్ప్ లైన్ ఆప్,ఓటర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కూడా పైన సూచించిన కట్ ఆఫ్ తేదీ నాటికి 18 సం.లు నిండిన వారు ఆన్ లైన్ లో ఓటర్ గా నమోదు కు దరఖాస్తు చేసుకో వచ్చని ఆయన తెలిపారు.ఓటర్ జాబితా లో మార్పులు,చేర్పులు చేయుటకు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి జనవరి 5,2023 న ఓటర్ తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా 18 సం.లు నిండిన వారు నూతన ఓటర్ గా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# జీవనోపాధి కోసం వెళ్లి అనంత లోకాలకు ..

**- విద్యుత్ షాక్‌తో తమ్ముడు మృతి, అన్నకు తీవ్ర గాయాలు**
**- మృతుని భార్య మూడు నెలల గర్భిణి**
**- వివాహం జరిగి ఆరు నెలలు మాత్రమే పూర్తి**
**- గ్రామంలో ఒక్కసారిగా అలుముకొన్న విషాదచాయలు**

*చింతలపాలెం నవంబర్ 25 ప్రభాతవార్త*

ప్రతిరోజు లాగానే నదిలో చేపల వేటకు వెళ్లి ఇంటికి వస్తాడనుకున్న పేరుపంగు కిరణ్‌బాబు మృతునిగా ఇంటికి రావడంతో ఒక్కసారిగా కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. మూడు నెలల గర్భిణీగా ఉన్న మృతుని భార్య, తల్లిదండ్రులు ఏం జరిగిందో తెలియని అయోమయస్థితిలో కుప్పకూలి పోయారు. కృష్ణానదిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు విదు్యత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన చింత్రియాల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు,





ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చింత్రియాల గ్రామానికి చెందిన ఎసీ్స కాలనీ వారు నదిలో చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ఈ క్రమంలోనే పేరుపంగు రవీంద్రబాబు, పేరుపంగు కిరణ్‌బాబు ఇరువురు అన్నదమ్ములు ప్రతిరోజు లాగానే పులిచింతల ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్‌లో చేపల వేటకు వెళ్లారన్నారు. అన్నయ్య రవీంద్రబాబు నదిలో బోటు నడుపుతున్న సమయంలో తమ్ముడు పేరుపంగు కిరణ్‌బాబు చేపల వలను విసురు తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న 11 కెవి విద్యుత్ తీగకు చేపల వల తగలగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. ఈ ఘటనలో కిరణ్‌బాబు కాళ్లకు, వీపుకు, ఎడమ భుజానికి కరెంటు తీగ ద్వారా తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తన అన్న రవీంద్రబాబుకు కూడా విద్యుత్ తీగల ద్వారా గాయాలవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారన్నారు. మృతుడు కిరణ్‌బాబు (24) ఈ సంవత్సరం జూన్ నెలలో వివాహం జరిగిందని భార్య మూడు నెలల గర్భిణీగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. రవీంద్రబాబు ఇచ్చిన ఫిరా్యదు మేరకు కేసు నమోదు చేశామని దర్యాప్తు చేపట్టామని, పోస్టు మార్టమ్ నిమిత్తంహుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్ఐకృష్ణారెడ్డి తెలిపారు. ఒకే కుటుంబంలో ఇలాంటి సంఘటన జరగ డంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మున్సిపాల్టీ అభివృద్ధే ధ్యేయం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పని చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిసి రోడ్డు పనులను ఆ వార్డ్ కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.5 లక్షల వ్యయంతో ఈ సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెలే్య శానంపూడి సైదిరెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, ములకల పల్లి రాంగోపి, కొమ్ము శ్రీను, గ్రంధాలయ చైర్మన్ పిన్నెల్లి సంపత కుమార్, నాయకులు ఇలవల గోపినాథ్‌రెడ్డి, యరగాని సత్యనారాయణగౌడ్, బెల్లంకొండ రమేష్, యరగాని ఉపేందర్, రవి, సోమగాని ప్రదీప్, సిద్దు, ప్రభుత్వ కళాశాల ప్రధానాచార్యులు భీమార్జున్‌రెడ్డి, కాంట్రాక్టర్ వేముల నర్సయ్య తదితరులు పాల్గొనా్నరు.

## పనుల్లో నాణ్యత పాటించాలి

*మఠంపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఉపాధి హామీ పథకం జిల్లా క్వాలిటి కంట్రోల్ అధికారి లలిత అన్నారు. శుక్రవారం మండలంలోని భీలా్యనాయక్‌తండా, అల్లీపురం, అవిరేణికుంటతండా, సుల్తాన్‌పూర్‌తండా, గుర్రంబోడుతండా, బక్కమంతులగూడెం గ్రామపంచాయితీల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన తెలంగాణ క్రీడాప్రాంగణం, పాఠశాలలు, రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సక్రమంగా చేపట్టి నాణ్యత ప్రమాణాలను పాటించి, అవినీతికి తావు లేకుండా పనులు పూర్తి చేయాలని, మొక్కలు ఎండిపోయిన చోట కొత్త మొక్కలను నాటించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పనికి ముందు, పని తర్వాత ఫొటోలను ఎంబిలో జత




చేయాలని లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. పనులు జరిగే చోట టీఏ, ఈసి, ఇతర మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆమె వెంట జిల్లా క్వాలిటి కంట్రోల్ జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, పిఏలు స క్రు నాయక్, బుంగయ్య, నర్సింహా, మల్సూర్, ఎఫ్ఏలు శ్రీను, రాజు, పీకా, బిచ్చునాయక్ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త*



మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే్య మాట్లాడుతూ రూ.15 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, రూ.5 లక్షలతో సిడిఎఫ్ నిధులతో ఎస్సీ కమ్యూనిటి హాల్, రూ.5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో పూసల కమ్యూనిటి హాల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిటిసి చిలుకూరి రాజారావు, సర్పంచ్ నాగసైదులు, మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గరిడేపల్లిఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్, దేవస్థాన కమిటీ చైర్మన్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హుస్సేన్‌మియా, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు సుందరయ్య, పూసల కమ్యూనిటీ పెద్దలు పొదిలి కొండలు, భిక్షం, రంగయ్య, ఉపేందర్, వెంకట్, రాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన

*తిరుమలగిరి నవంబర్ 25 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలీ్ట పరిధిలోని 5వ, 7వ వార్డులలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులను తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో తిరుమలగిరి మున్సిపాల్టీని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం తిరుమలగిరి పట్టణానికి చెందిన బిజెపి నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అ భివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే టి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో మున్సిపాల్టీ



చైర్ పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్, మార్కెట్ కమిటి చైర్మన్ కొమి్మనేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపాల్టీ వైస్ చైర్మన్ రఘునంద న్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత, గిలకత్తుల ప్రియలత, కేసిడి సరళ, బత్తుల శ్రీనివాస్, నాయకులు చాగంటి రాములు, రజినీకాంత్‌రెడ్డి, వీరునాయక్, సతీష్, బత్తుల శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ జయబాబుకు సన్మానం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ మున్సిపాల్టీగా ఎంపికై అవార్డు వచ్చిన సందర్భంగా శు క్రవారం హైద్రాబాద్‌లోని హిమాయత నగర్‌లో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తమ మున్సిపాల్టీగా ఎన్నికైన నేరేడుచర్లలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ ప్రజలకు మౌలిక మైనవిస్తృత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మంజుల, రాజమౌళి, జమున, తరుణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త*



మండలం లోని అమరవరం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో శు క్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, చైర్మన్ అన్నెం శౌరిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తేమ లేని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వి క్రయించి ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాకు రూ.2,060లు మద్దతు ధర పొందాలనా్నరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, వైస్ ఎంపిపి సింగతల సైద మ్మ, సీఈవో పొలెబోయిన సైదులు, వైస్ చైర్మన్ పుస్తేల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు వెంకన్న, వెంకటేశ్వర్లు, గురవారెడ్డి తదితరులు పాల్గొనా్నరు.

## సిఐటియు జిల్లా కమిటి సభ్యునిగా నీలా రామ్మూర్తి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*



సిఐటియు జిల్లా కమిటి సభ్యుడిగా నేరేడు చర్లకు చెందిన నీలా రామ్మూర్తి ఎన్నికయ్యారు. ఇటీవల కోదాడలో జరిగిన సిఐటియు జిల్లా 3వ మహా సభలో ఎన్నికయా్యరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌ల పరిష్కారం కోసం పోరాడతానన్నారు. అసంఘటిత రంగ కార్మి కుల సమస్యల పరిషా్కరం కోసం నిరంతరం కార్మికులకు అండగా ఉంటానన్నారు. సిఐటియు సంఘం బలోపే తానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రాష్ట్ర గిరిజన మోర్చా శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

*తిరుమలగిరి నవంబర్ 25 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో నేడు, రేపు జరిగే తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్య క్షుడు డి.సంతోష్‌నాయక్ తెలిపారు. అన్నోజిగూడలో జరిగే ఈ సమావేశాలకు గిరిజన నాయకులు అధిక సంఖ్యలో వచ్చి ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.

## మట్టపల్లి హుండీ ఆదాయం లెక్కింపు



*మఠంపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారి కె.మహేందర్‌కుమార్, దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినది. 24.8.2022 నుండి 25.11.2022 వరకు మూడు నెలలకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ.15 లక్షల 77 వేల 690లు, అన్నదానం హుండీల ద్వారా రూ. 1 లక్ష 10 వేల 400లు, మొత్తం రూ.16 లక్షల 88 వేల 90లు భక్తులు కానుకల రూపంలో వివిధ హుండీల ద్వారా స్వామి వారికి సమర్పించినట్లు వారు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీసాయి సేవా సంఘం వారు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో కొనసాగుతున్న తొలిమెట్టు

*నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త*

తొలిమెట్టులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గది పాఠ్య భోదనా పరిశీలన కొనసాగుతుంది. తెల్లబెల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట, తండా ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం నోడల్ ఆఫీసర్ శరత్‌బాబు పరిశీలించారు. ఉపాధ్యాయులంతా పాఠశాలల్లో తొలిమెట్టు సోపానాలను ఉంచాలని సూచించారు. సులభమైన పద్దతిలో భోదన ఉండేలా, విద్యార్థులకు అర్ధమయ్యేలా ఉపాధ్యాయులు టిఎల్‌ఎంలను ఉపయోగించాలన్నారు. చదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కవిత, సిఆర్‌పి నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

*నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ఎన్. ప్రశాంత్ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులరకు శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్‌రెడ్డి రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తన

# పనుల్లో నాణ్యత పాటించాలి

*మఠంపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఉపాధి హామీ పథకం జిల్లా క్వాలిటి కంట్రోల్ అధికారి లలిత అన్నారు. శుక్రవారం మండలంలోని భీలా ్యనాయక్‌తండా, అల్లీపురం, అవిరేణికుంటతండా, సుల్తాన్‌పూర్‌తండా, గుర్రంబోడుతండా, బక్కమంతులగూడెం గ్రామపంచాయితీల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన తెలంగాణ క్రీడాప్రాంగణం, పాఠశాలలు, రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం పనులను ఆమె పరిశీలించారు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సక్రమంగా చేపట్టి నాణ్యత ప్రమాణాలను పాటించి, అవినీతికి తావు లేకుండా పనులు పూర్తి చేయాలని, మొక్కలు ఎండిపోయిన చోట కొత్త మొక్కలను నాటించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పనికి ముందు, పని తర్వాత ఫొటోలను ఎంబిలో జత చేయాలని లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. పనులు జరిగే చోట టీఏ, ఈసి, ఇతర మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆమె వెంట జిల్లా క్వాలిటి కంట్రోల్ జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, పిఏలు స క్రునాయక్, బుంగయ్య, నర్సింహ, మల్సూర్, ఎఫ్‌ఏలు శ్రీను, రాజు, పీకా, బిచ్చునాయక్ తదితరులున్నారు.

## జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట పురిటి గడ్డ జమీందారీ వ్యతిరేక పోరాటంలో ప్రధాన భూమిక పోషించిన నడిగూడెం మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలు ఈ నెల 26, 27న నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మహాసభల విజయవంతానికై అహ్వాన సంఘం 15 రోజులుగా కృషి చేస్తుంది. ఈ మేరకు గ్రామాల్లో పోస్టర్లు, కరపత్రాలతో ప్రచారం నిర్వహించి సభ విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ నెల 26న ప్రారంభమయ్యే జిల్లా మహాసభలకు 300 మంది



ప్రతినిధులు జిల్లా నలుమూలల నుండి హాజరు కానున్నారు. పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు సభలకు హాజరవుతున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు తెలిపారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయనున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని సైదులు శుక్రవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో కోరారు. ఎంతో మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నందున భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ఈ సభల్లో రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

*మునగాల, నవంబర్ 25 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరో ఇరువురు గాయపడిన సంఘటన మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ శివారులోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంకిపాడు మండలం మద్దూరు గ్రామానికి చెందిన విశ్వనాధపల్లి నాగజ్యోతి(38) తన మేనమామ పీతా నాగేశ్వరరావు, మేనమామ భార్య విజయలక్ష్మి, వారి కుమారుడు లీలా వెంకటదుర్గాప్రసాద్‌లు కారులో హైద్రాబాద్‌లో బంధువుల ఇంట్లో దశదినకర్మకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా బరాఖత్‌గూడెం గ్రామ శివారులోకి రాగానే కారును నడుపుతున్న పీతా నాగేశ్వరరావు అతి వేగం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వాహనాన్ని అదుపు చేయలేక రహదారి పక్కన గల చెట్లను ఢీకొంటూ పోయి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో నాగజ్యోతి అక్కడికక్కడే మృతి చెందగా నాగేశ్వరరావు, విజయలక్ష్మిలకు గాయాలయ్యాయి. మృతదేహాన్ని, క్షతగాత్రులను 108 అంబులెన్స్ సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి భర్త నాగేంద్రప్రసాద్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లోకేష్ తెలిపారు.

## ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

*నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త*

మండలంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. నవంబర్ 26, 27, డిసెంబర్ 3, 4 తేదీలలో నూతన ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని పోలింగ్ స్టేషన్‌ల వద్ద చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేదీల్లో ఓటు నమోదు చేసుకోవచ్చాన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారు కూడా ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

## మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడిగా నాగయ్య

*మునగాల, నవంబర్ 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మాధవరం మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన తవడబోయిన నాగయ్య సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆనంద్‌కుమార్ తెలియజేశారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో మాధవరం, రేపాల, విజయరాఘవపురం గ్రామాలకు చెందిన సొసైటీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొని నాగయ్యను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్‌గా మోర వెంకన్న, సెక్రటరీగా బోళ్ల వెంకటయ్యలతో పాటు ఆరుగురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందిబండ సత్యనారాయణ, సుంకర పిచ్చయ్య, మాజీ సర్పంచ్ ఎలకా శ్రీలతరెడ్డి, రమేష్, సోమపంగు బుచ్చిరాములు, గంగుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై వేధింపులు మానుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త*

విద్యుత్ అధికారుల వత్తిడి కారణంగా విద్యుత్ కార్మికులు చనిపోతున్నారని మిర్యాలగూడ డివిజన్ 327 యూనియన్ డివిజన్ ప్రధానకార్యదర్శి పెరిగెటి వెంకటేశ్వర్లు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం మృతి చెందిన విద్యుత్ ఉద్యోగి కన్నెకంటి విజయ్‌కుమార్ మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా హాస్పటల్‌లో సందర్శించి నివాళులర్పించారు. విద్యుత్ కార్మికుల పనిభారం వలన మానసికంగా వత్తిడికి గురవుతున్నారని, ఇటీవల లైన్‌మెన్ లింగాచారి మృతి చెందగా లైన్‌మెన్ విజయ్‌కుమార్ చనిపోవడం జరిగిందన్నారు. విద్యుత్ లైన్ సమస్యల పరిష్కరం, రీడింగ్, బిల్లుల వసూళ్లు, పెండింగ్ వివరాల సేకరణ ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో 327 యూనియన్ మాజీ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తయ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ అమర్‌కుమార్‌రెడ్డి, ఎస్‌సి,ఎస్‌టి డివిజన్



ఉపాధ్యక్షులు వెంకటరత్నం, విద్యుత్ బిసి సంఘం డివిజన్ అధ్యక్షులు బచ్చు రామచందర్, హరికిషన్, బట్టు శ్రీనివాస్‌రెడ్డి,

## మండల సాధన కోసం రూ. 50వేలు ప్రకటించిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని

*రాజపేట, నవంబర్ 25 ప్రభాతవార్త*



రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల కోరిక మేరకు గెజిట్‌ను విడుదలచేయలని కోరుతు శుక్రవారం 108 వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లోరాష్ట్ర బి.జె.పి.నాయకులు సూదగని హరిశంకర్ గౌడ్ రఘునాథపురం మండల సాధన కమిటికి మద్దతు తెలిపారు. పొట్టిమర్రి వద్ద జరుగుతున్న దీక్షలో పాల్గొని , దీక్ష కమిటీకి ఆర్థికసహాయసహకరంగా రూ. 50.000/- ప్రకటించారు. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ మరియు దీక్షలో పాల్గొన్న సబ్యులు పూలమాల శాలువతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అఖిలపక్షం, జె.ఏ.సి. ,రాజపేట బి.జె.పి.మండల అధ్యక్షులు కాయితి బల్.రెడ్డి , కుర్రారం గ్రామనివాసులు పాండవుల బస్వరాజుగౌడ్, జాలగ్రామ సర్పంచ్ గుంటిమధుసుధన్ రెడ్డి ,రాజపేటమాజీ యం.పి.టి.సి.ఎర్రగోకుల జశ్వంత్ అమృతం శివకుమార్, వినయ్, లక్మరెడ్డి, శేఖర్, కిరణ్ కుమార్ మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి రాక

*మోతె, నవంబర్ 25, ప్రభాతవార్త:*



నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మండల పరిధి లోని రాంపురం తండాలో వలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామం లోని ముత్యాలమ్మ గుడి ,సిసి రోడ్ ప్రారంభానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల నాయకులు ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.

## ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులుగా బొంకూరి

*తుంగతుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కేంద్రంలో ఈ నెల 19న జరిగిన ఏఐటియుసి జిల్లా రెండో మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బొంకూరు శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మరియు ఇతర నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఏఐటియుసి బలోపేతానికి కృషి చేయడంతో పాటు కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ బహుకరణ

*మోతె, నవంబర్ 25, ప్రభాతవార్త:*



శుక్రవారం మండల పరిధిలోని తుమ్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మేఘరాజు ప్రశాంత్ జ్ఞాపకార్థం వారి సోదరుడు కంచర్ల శ్రీకాంత్ పాఠశాలకు సౌండ్ బాక్స్ బహూకరించారు. సుమారు 21 వేల విలువ చేసే సౌండ్ బాక్సులు పాఠశాలకు అందించారు. వారిని సర్పంచ్ నర్సిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వారిని శాలువాతో సన్మానం చేసి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*మోతె, నవంబర్ 25, ప్రభాతవార్త:*

కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ చేస్తారని తెరాస మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. మండలం లో 102 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మేళ్ళచెరువు స్వయంభు దేవాలయమునకు రూ.5,47,000లు రాబడి

*మేళ్ళచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి దేవాలయంలో శుక్రవారం కానుకల హుండీ లెకి ్కంపు జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్ల్లాడుతూ దేవాలయమునకు కానుకల హుండీ దా ్వరా రూ.3 లక్షల 65 వేల 945లు, కార్తీక మాసోత్సవాల దర్శనం టికెట్ల ద్వారా రూ. 1 లక్ష 81 వేల 840లు మొత్తం మీద దేవాలయమునకు రూ.5 లక్షల 47 వేల 785లు రాబడి వచ్చిందని, ఇట్టి రూపాయలను బ్యాంక్‌లోని దేవాలయం ఖాతాలో జమ చేశామని తెలిపారు. తదుపరి శివ పార్వతులకు పంచామృ త అబిషేకములు, విశేష అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణు వర్దనశర్మ, శివధనుంజయశర్మ, నాగెండ్ల శంభిరెడ్డి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, రవి, నక్క కొండారెడ్డి, మారం అమరప్రసాదరావు,



కటకం కేశవరావు, మేడిపాల శంభి రెడ్డితోపాటు రెవిన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*

ఈనెల 27న నడిగూడెంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ద్వితీయ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు కొదమగుండ్ల నగేష్ కోరారు. శుక్రవారం నేరే డుచర్లలోని అరిబండిభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కూలి, భూమి పోరాటాలు నిర్వహించామని, పేదలు ఆక్రమించిన ఇండ్ల స్థలాలకు పట్టా లివ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలన్నారు. అన్ని మున్సిపాల్టీలలో ఉపాధి హామీ పనులు చేపట్టి ఫీల్డ్



అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చ రించారు. అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్గ సైదులు, కోదాటి సైదులు, వడ్లకొండ వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*

ఈనెల 27, 28, 29 తేదీలలో నల్లగొండలో జరిగే రైతు సంఘం రాష్ట్ర రెండవ మహసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలో రైతు సంఘం మహాసభల వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా వ్యవసాయ రంగంలో వస్తున్నసమస్యలపై సమరశీలంగా పోరాడుతూ కేంద్ర ప్రభుత ్వం తీసుకు వచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాడి విజయం సాధించిందనా ్నరు. స్వామినాథన్ కమిటి సిఫారసుల మేరకు రైతులు పెట్టిన సమగ్ర ఉత ్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, ఎకరాలలో రుణమాఫీ చేయా లని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకాన్ని రూ.6 వేల నుండి రూ.18 వేల వరకు పెంచాలని, పాలు, పాల ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార ్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కొ దమగుండ్ల నగేష్, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు నీలా రామ్మూర్తి, ఎల్గ సైదులు, వడ్లకుంట వెంకటేశ్వర్లు, మోషా తదితరులు పాల్గొన్నారు.



## మట్టపల్లి హుండీ ఆదాయం లెక్కింపు

*మఠంపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారి కె.మహేందర్ కుమార్, దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్ కుమార్, మట్టపల్లిరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినది. 24.8.2022 నుండి 25.11.2022 వరకు మూడు నెలలకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ.15 లక్షల 77 వేల 690లు, అన ్నదానం హుండీల ద్వారా రూ. 1 లక్ష 10 వేల 400లు, మొత్తం రూ.16 లక్షల 88 వేల 90లు భక్తులు కానుకల రూపంలో వివిధ హుండీల ద్వా రా స్వామి వారికి సమర్పించినట్లు వారు తెలిపారు. హుండీ లెకి ్కంపు కార్యక్రమంలో శ్రీసాయి సేవా సంఘం వారు, దేవస్థాన అర్చకులు, సిబ ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన మోర్చా శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

*తిరుమలగిరి నవంబర్ 25 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో నేడు, రేపు జరిగే తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని గిరిజన మోరా ్చ జిల్లా ఉపాధ్య క్షుడు డి.సంతోష్‌నాయక్ తెలిపారు. అన్నోజిగూడలో జరిగే ఈ సమావేశాలకు గిరిజన నాయకులు అధిక సంఖ్యలో వచ్చి ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ అభివృద్ధి కుంటుపడేలా వ్యవహరిస్తున్న కేంద్రం

*నల్లగొండ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త*



అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం కక్ష పెంచుకుందని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడేలా వ్యవహరిస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గల తన క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణపై కుట్రలు చేస్తూనే అధికారంలోకి రావడానికి బిజెపి కుయుక్తులు పన్నడంతో పాటు వ్యక్తిగత దాడులకు పాల్పడుతుందన్నారు. రాజకీయాల్లో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమన్నారు. ఇప్పటికే దేశంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపట్టి పోయిందని, బిజెపి చేస్తున్న చర్యలు రాజకీయాలు అంటేనే ప్రజలు ఈసడించుకునేలా ఉన్నాయన్నారు. తెలంగాణకు రావాల్సి న నిధుల్లో కోత పెట్టి కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కల్పిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడం బిజెపికి తగదన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటూ బిజెపి ఓట్లు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# నేడు రాజ్యాంగ దినోత్సవం

## -రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించేందుకే రాజ్యాంగ దినోత్సవం
## -ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం -2015లో మొదటిసారిగా నిర్వహణ

*నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త*

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం చేసి ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నారు. పరిపాలనా వ్యవస్థకు రాజ్యాంగం అవసరమని భావించి లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగింది. సదరు రాజ్యాంగం 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ ఆమోదించగా 1950, జనవరి 26న అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. రాజా య్యంగ విలువలపై అవగాహన పెంపొందించేందుకే ఈ దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ న్యాయ దినోత్సవమని కూడా పిలుస్తారు. మొదటిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని 2015వ సంవత్సరంలో నిర్వహించడం జరిగింది. భారత ప్రభుత్వం 19 నవంబర్, 2015న గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించగా దేశవ్యాప్తంగా ఆ రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. 11 అక్టోబర్, 2015న మహారాష్ట్ర రాజధాని ముంబైలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వ స్మారక విగ్రహానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ ంఖుస్థాపన చేసిన అనంతరం ఈ ప్రకటన చేయడంతో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. 210 సంవత్సరాలు పరాయి పాలనలో ఉన్న భారతదేశం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా 1947, ఆగస్టు 15న దేశానికి



స్వాతంత్ర్యం లభించింది. ఆ తరువాత రెండేళ్లలో రాజ్యాంగాన్ని రూపొందించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి ఎందరో మేధావులు అధ్యయనం చేసి రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగాన్ని ఆమోదించుకుని నేటికీ 73 ఏళ్లు పూర్తి అవుతుంది. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంతో పాటు అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడం ఎంతో గర్వకారణంగా చెప్పుకోవచ్చు. రాజ్యాంగ సభను ఏర్పాటు చేశారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారధిగా రాజ్యాంగ సభ కమిటీ ఏర్పాటైంది. 1947, ఆగస్టు 28న రాజా య్యంగ నిర్మాణ కమిటీని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా నియమిస్తూ కమిటీ ఏర్పాటైంది. రాజ్యాంగ ముసాయిదాను తయారు చేసి హిందీ, ఇంగ్లీష్ భాషలలో లిఖితపూర్వకంగా రాశారు. రాజ్యాంగ సభ 165 రోజులలో 11సార్లు సమావేశమైంది. 114 రోజులు రాజ్యాంగం రాయడానికి సమయం తీసుకుంది. 1950, జనవరి 24న తయారు చేసిన ముసాయిదాపై 284 మంది సభ్యులు సంతకాలు చేయగా జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 1949లో భారత రాజ్యాంగ కమిటీ రాజ్యాంగ ముసాయిదాను చేపట్టింది. కమిటీ సభ్యులు అదే సంవత్సరం నవంబర్ 26న తొలి ముసాయిదా ప్రతులపై సంతకం చేయగా ఆమోదించారు. రాజ్యాంగం దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. విభిన్న కులాలు, మతాలు, భాషలకు నిలయమైన భారతదేశంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత ఎంతగానో ఉంది. ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రచన చేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి బ్రిటీష్ పాలనలో ప్రవేశపెట్టిన భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు అయింది. సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించింది. 1979లో సుప్రీం కోర్టు నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించాలని పేర్కొంది. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకుని రాజ్యాంగాన్ని రూపొందించుకున్న నేపథ్యంలో విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని భారత విదేశాంగ శాఖ సూచించింది. ఈ మేరకు ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. రాజ్యాంగాన్ని రూపొందించడానికి రూ. 64 లక్షలు ఖర్చు అయింది. ప్రభుత్వానికి మూడు రకాల అధికారాలు ఉంటాయి. శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ. ఆయా శాఖలు తమ విధులను రాజ్యాంగం ప్రకారం నిర్వహిస్తాయి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత మొదటిసారిగా 1952లో సాధారణ ఎన్నికలు నిర్వహించారు. ఆ తరువాత ప్రతి ఐదేళ్లకొకసారి రాజ్యాంగం ప్రకారమే ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యా సంస్థల్లో విద్యార్థులకు వా ్యసరచన, వక్తృత్వ తదితర పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేస్తారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తారు.

## ఇంటాక్ క్విజ్ విజేతగా నిలిచిన తేజ పాఠశాల

*కోదాడ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో శుక్రవారం హైద్రాబాద్‌లోని సాలార్జంగ్ వస్తు సంగ్రహాలయంలో భారతీయ సాంస్కృతిక క్విజ్ 2022 ఫైనల్ పోటీలు జరిగాయి. పాఠశాల స్థాయిలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు భారతీయ కళలు, చరిత్ర, సంస్కృతి గురించి అవగాహన కల్పించడం కోసం ఈ క్విజ్ పోటీలను ప్రతి స ంవత్సరం దేశవ్యాప్తంగా జరుగుతాయి. వీటిని భారత జాతీయ కళలు, సంస్కృతి వారసత్వ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. తెలంగాణ వ్యాప్తంగా 100కు పైగా పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో తేజ విద్యాలయానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు తిప్పన అభిరామిరెడ్డి, రావులపెంట జశ్వంత్, విజేతలుగా నిలిచారు. హైదరాబాద్



గీతాంజలి దేవశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. వీరికి ఇంటాక్టు రాష్ట్ర కన్వీనర్ అనురాధరెడ్డి, సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ఎ. నాగేందర్‌రెడ్డిలు జ్ఞాపికలను అందజేశారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

*మునగాల, నవంబర్ 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి రామారావు శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని 17 శాతం తేమ వచ్చే విధంగా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఎఈవో ముస్తఫా, సుందర్, గోపి, రైతులు నాగరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

*మునగాల, నవంబర్ 25 ప్రభాతవార్త*

ఇటీవల మండల కేంద్రంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా మరో 26 మంది గాయపడ్డారు. వారికి అండగా శుక్రవారం అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 61,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతకాయల ఉపేందర్ మాట్లాడుతూ నిరుపేద భాదిత కుటుంబాలకు అంబేద్కర్ సేవా సమితి సభ్యులు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించడం వారి గొప్ప దాతృత్వానికి నిదర్శనమన్నారు. సేవా సమితి వారిని ఆదర్శంగా తీసుకుని పేదవారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పి రామయ్య, నాగబాబు, ఎల్‌పి శ్రీను, గట్టు వెంకన్న, ఎల్‌పి రాజేష్, కెవిఆర్ చారి, చేకూరి ముత్తయ్య, గట్టు గురుమూర్తి, ఎల్. శ్రీను, రవి, నాగార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల ఎంపిక



*కోదాడ రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త*

అర్హులైన పేదలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పారదర్శకంగా లబ్దిదారులకు కేటాయిస్తున్నట్లు ఆర్డీవో కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలో నిర్మించిన 49 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్దిదారులకు ఇంటి నెంబర్లను లాటరీ పద్దతిలో కేటాయించి మాట్లాడారు. ప్రభుత్వం దశల వారీగా అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. అరు ్హలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలో ఎమ్మెల్యే ద్వారా గృహ ప్రవేశాలు జరిపిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ శ్రీనివాసశర్మ, గ్రామ సర్పంచ్ అంబేద్కర్, కలెక్టరేట్ సూపర్‌వైజర్ అశోక్, ఎఎస్‌వో రామారావు, ఆర్ఐ నగేష్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ భారత రాజ్యాంగం కల్పించిన హక్కు

*కోదాడ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త*

పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని టిఎస్ సిపిఎస్ఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు పేర్కొన్నారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ రిటైర్మెంట్ ఉద్యోగులకు లభించే పెన్షన్‌కు భద్రత, భరోసా కల్పించడం అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాద్యత అన్నారు. 2004 నుండి భారతదేశంలో ప్రవేశపెట్టబడిన సిపిఎస్ పెన్షన్ విధానం లోపభూయిష్టమైనదన్నారు. ప్రపంచంలోనే అత్యంత వరస్ట్ పెన్షన్ పథకం అని గ్లోబల్ పెన్షన్ రిపోర్టు 2022 ద్వారా తేలిపోయిందన్నారు. దేశంలో రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, రాష్ట్రంలోని 1.72 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమానికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



*కోదాడ రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త*

కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్కెర చిన్నపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలా సత్యనారాయణల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులుగా కాసినీడి జయప్రకాష్, ఉపాధ్యక్షులుగా పశ్య నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కేస వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా అర్వపల్లి సుధాకర్, కోశాధికారిగా చల్లా అమరేందర్‌లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన కార్యవర్గం రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కోదాడ సంఘాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తూ రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ నూతన కార్యవర్గం 2022-24 సంవత్సరానికి భాద్యతలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారరు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు వెంపటి మధుసూదన్, యాదా చిన్న వేణుగోపాల్, నర్సి రెడ్డి, గంట సత్యనారాయణ, ఒరుగంటి బ్రహ్మం, రంగనాథ్, తెల్లాకుల వెంకటేశ ్వర్లు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీ అభివృద్దే ధ్యేయం



హుజూర్‌నగర్‌టౌన్ (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ అభివృద్దే ధ్యేయంగా పాలకవర్గం పని చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిసి రోడ్డు పనులను ఆ వార్డ్ కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.5 లక్షల వ్యయంతో ఈ సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఎంతగానో అభివృద్ది చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్, టిఆర్‌ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, ములకలపల్లి రాంగోపి, కొమ్ము శ్రీను, గ్రంధాలయ చైర్మన్ పిన్నెల్లి సంపత్‌కుమార్, నాయకులు ఇలవల గోపినాథ్‌రెడ్డి, యరగాని సత్యనారాయణగౌడ్, బెల్లంకొండ రమేష్, యరగాని ఉపేందర్, రవి, సోమగాని ప్రదీప్, సిద్దు, ప్రభుత్వ కళాశాల ప్రధానాచార్యులు భీమార్జున్‌రెడ్డి, కాంట్రాక్టర్ వేముల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 (ప్రభాతవార్త)

మండలంలోని అమరవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, చైర్మన్ అన్నెం శౌరిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేమ లేని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాకు రూ.2,060లు మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, వైస్ ఎంపిపి సింగతల సైదమ్మ, సీఈవో పోలెబోయిన సైదులు, వైస్ చైర్మన్ పుస్తేల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు వెంకన్న, వెంకటేశ్వర్లు, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ జయబాబుకు సన్మానం



నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాల్టీ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ మున్సిపాల్టీగా ఎంపికై అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తమ మున్సిపాల్టీగా ఎన్నికైన నేరేడుచర్లలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ ప్రజలకు మౌలికమైనవిస్తృత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మంజుల, రాజమౌళి, జమున, తరుణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 (ప్రభాతవార్త)

ఈనెల 27న నడిగూడెంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యాపేట జిల్లా ద్వితీయ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొదమగుండ్ల నగేష్ కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని అరిబండిభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కూలి, భూమి పోరాటాలు నిర్వహించామని, పేదలు ఆక్రమించిన ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలన్నారు. అన్ని మున్సిపాల్టీలలో ఉపాధి హామీ పనులు చేపట్టి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎడ్ల సైదులు, కోదాటి సైదులు, వడ్లకొండ వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిఐటీయు జిల్లా కమిటి సభ్యునిగా నీలా రామ్మూర్తి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 (ప్రభాతవార్త)



సిఐటీయు జిల్లా కమిటి సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన నీలా రామ్మూర్తి ఎన్నికయ్యారు. ఇటీవల కోదాడలో జరిగిన సిఐటీయు జిల్లా 3వ మహాసభలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌ల పరిష్కారం కోసం పోరాడతానన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కార్మికులకు అండగా ఉంటానన్నారు. సిఐటీయు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



నేరేడుచర్లటౌన్ నవంబర్ 25 (ప్రభాతవార్త)

ఈనెల 27, 28, 29 తేదీలలో నల్లగొండలో జరిగే రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలో రైతు సంఘం మహాసభల వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా వ్యవసాయ రంగంలో వస్తున్నసమస్యలపై సమరశీలంగా పోరాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాడి విజయం సాధించిందన్నారు. స్వామినాథన్ కమిటి సిఫారసుల మేరకు రైతులు పెట్టిన సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకాన్ని రూ.6 వేల నుండి రూ.18 వేల వరకు పెంచాలని, పాలు, పాల ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు నీలా రామ్మూర్తి, ఎడ్ల సైదులు, వడ్లకుంట వెంకటేశ్వర్లు, మోషా తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన



తిరుమలగిరి నవంబర్ 25 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 5వ, 7వ వార్డులలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులను తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో తిరుమలగిరి మున్సిపాల్టీని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం తిరుమలగిరి పట్టణానికి చెందిన బిజెపి నాయకులు టిఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే టిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్, మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపాల్టీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత, గిలకత్తుల ప్రియలత, కేసిడి సరళ, బత్తుల శ్రీనివాస్, నాయకులు వాగంటి రాములు, రజినీకాంత్‌రెడ్డి, వీరునాయక్, సతీష్, బత్తుల శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 (ప్రభాతవార్త)

మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ది పనులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.15 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, రూ.5 లక్షలతో సిడిఎఫ్ నిధులతో ఎస్సీ కమ్యూనిటి హాల్, రూ.5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో పూసల కమ్యూనిటి హాల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిటిసి చిలుకూరి రాజారావు, సర్పంచ్ నాగసైదులు, మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గరిడేపల్లిఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్, దేవస్థాన కమిటీ చైర్మన్, టిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హుస్సేన్‌మియా, టిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు సుందరయ్య, పూసల కమ్యూనిటీ పెద్దలు పొదిలి కొండలు, భిక్షం, రంగయ్య, ఉపేందర్, వెంకట్, రాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు స్వయంభు దేవాలయమునకు రూ.5,47,000లు రాబడి



మేళ్ళచెరువు నవంబర్ 25 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి దేవాలయంలో శుక్రవారం కానుకల హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ దేవాలయమునకు కానుకల హుండీ ద్వారా రూ.3 లక్షల 65 వేల 945లు, కార్తీక మాసోత్సవాల దర్శనం టికెట్ల ద్వారా రూ. 1 లక్ష 81 వేల 840లు మొత్తం మీద దేవాలయమునకు రూ.5 లక్షల 47 వేల 785లు రాబడి వచ్చిందని, ఇట్టి రూపాయలను బ్యాంక్‌లోని దేవాలయం ఖాతాలో జమ చేశామని తెలిపారు. తదుపరి శివ పార్వతులకు పంచామృత అభిషేకములు, విశేష అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, నాగేంద్ర శంభిరెడ్డి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, రవి, నక్క కొండారెడ్డి, మారం అమరప్రసాదరావు, కటకం కేశవరావు, మేడిపాల శంభి రెడ్డితోపాటు రెవిన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రాజపేటలో మధ్యాహ్న భోజనం తీరుపై కేంద్ర కమిటీ బృందం ఆకస్మిక పరిశీలన

## సంతృప్తి వ్యక్తం చెందిన కమిటీ

*రాజాపేట, నవంబర్ 25 ప్రభాతవార్త*

రాజాపేట మండలంలోని రాజాపేట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సోమారం గ్రామ ఉన్నత పాఠశాల, లక్ష్మక్కపెల్లి, సోమారం ప్రాథమిక పాఠశాల లోని మధ్యాహ్న భోజనం అమలు, పరిస్థితిని కేంద్ర కమిటీ బృందం శుక్రవారం ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు .రాజపేట నందు మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలిస్తున్న కేంద్ర కమిటీ సబ్యులు, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య , టెక్నికల్ ఆఫీసర్ రామకృష్ణులు పూర్తి వివరాలు సేకరించి,రిజిస్టర్ లో నమోదు చేసుకుని సంతృప్తి చెందారు.ఈ సందర్భంగా వారు జూన్ 2022 నుండి నవంబర్ 2022 వరకు మధ్యాహ్న భోజనం యొక్క వివరాలు, నమోదు చేసుకున్నారు.మధ్యాహ్న భోజన



సిబ్బందితో, ఎస్ఎంసి చైర్మన్ గుర్రం పాండరి తో, మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. భోజనం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థుల యొక్క ఎత్తు మరియు బరువును కూడా నమోదు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా భోజనంలో ఇంకా ఏఏ మార్పులు చేస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బృందంతో పాటు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బూరుగు మహేందర్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు సట్టు జయంత, చిందం మహేష్, బాశెట్టి విష్ణు, కరుణకుమారి, పత్తిపాక శ్రీనివాస్, పొడుగు రవీందర్, బామండ్లపల్లి నరేందర్, కందాడ రోహిణి, బడే పెద్ది రాజ్ కుమార్, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఓం నమశ్శివాయ, అబ్రహం, ఎమ్మార్సీ సిబ్బంది పారుపల్లి వెంకట్ రెడ్డి, జమాల్పూర్ అశోక్, ఉప్పల స్వప్న, పుల్లంగారి కిరణ్ తదితరులు ఉన్నారు.

# రైతులు ఆధునిక పద్ధతిలో వరి సాగు చేయాలి

*తుంగతుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:*

రైతులు ఆధునిక పద్ధతుల్లో వరి సాగు చేసి అధిక దిగుబడిని పొందాలని మాజీ ఎంపీపీ తాటి కొండ సీతయ్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బండ రామారనీ గ్రామంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వరి సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు... రైతులు తడి పొడి పద్ధతుల్లో వరి పంట సాగు చేస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. తడి, పొడి పద్ధతిలో వరి సాగుపై కోర్ కార్బన్ ఎక్స్ ల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన



భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగటం వల్ల వ్యవసాయంలో నీటి సమర్థ యాజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమన్నారు. తడి పొడి విధానం వలన మిథేన్ అనబడే కాలుష్యం విడుదల కాకుండా ఉంటుందని రైతులకు తడి, పొడి పద్ధతిలో వరి పంట సాగు చేయడానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెంది బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందని, దిగుబడి కూడా అధికంగా వస్తుందని అన్నారు. నీటి వినియోగ 17 నుండి 30 వరకు తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కార్బోనేక్స్ సొల్యూషన్ జిల్లా మేనేజర్ జీషన్ గారు సూపర్ వైజర్ యాకుబ్ నాయక్. బందరామారం సర్పంచ్ జితేందర్ రెడ్డి. ఉప సర్పంచ్ పులుసు ఉప్పలయ్య. మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య. కోఆర్డినేటర్ సూర్యప్రకాష్.వెంకన్న గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రఘునాథపురం గ్రామానికి అన్ని అర్హతలు ఉన్నాయి

## బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

*రాజాపేట, నవంబర్ 25, ప్రభాతవార్త:*

యాదాద్రి బువనగిరి జిల్లా, రాజపేట మండలం ,పోట్టి మర్రి చౌరస్తా లో రఘునాథపురంను నూతన మండలంగా ఎర్పాటును కాంక్షిస్తూ మండల సాధన కమిటి జె.ఎ.సి అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష (108వ రోజు)కు శుక్రవారం సంఘీభావం తెలిపి, దీక్షకు బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ రఘునాథపూరం కి మండలం కావలసిన అన్ని అర్హతలూ ఉన్నాయని, పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా వెసులుబాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకోని రఘునాథపురం పరిసరాల గ్రామాలన్ని కలుపుకోని కొత్త మండలంగా ప్రక




టించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం మూడు దపాలుగా ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, శాంతి యుతంగా చేసే ఏ పోరాటంలో అయిన అంతిమంగా విజయం సాదిస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, యమ్.పిటి.సి బోడిగె రేణుక పెంటయ్య గౌడ్, కనునుగుంటి శ్రీనివాస్ రెడ్డి( బి.జె.పి సీనియర్ నాయకులు), బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కాయితీ , బాల్ రెడ్డి, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, సిద్ది రాములు, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, చిన్న గౌరయపల్లి ఉప సర్పంచ్ గంజి పాండు, పాండవుల బసవయ్య గౌడ్, అమృతం శివకుమార్ , కటికం పెద వెంకటేశ్, మాచన కృష్ణ, కటికం నగేష్, నల్ల అశోక్, సామల భాస్కర్, కలకోంట్ల కొమరయ్య, కలకోంట్ల పోషయ్య , చెన్న బావనంద్, మాచన రాము, పోలగాని విజయ్ గౌడ్, అమృతం శంశాక్, గొలి ఉదయ్ కుమార్, బల్ల మహేష్, చెన్న అమర్ తదితరులు పాల్గొన్నారు. మండలం సాధించేవరకు ప్రజాస్వామ్య బద్ధంగా దీక్షలు నిర్వహించాలని మద్దతు ఇచ్చిన సుధ గాని హరిశంకర్ గౌడ్‌కు సాధన కమిటీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికల సంరక్షణకు ప్రభుత్వం కృషి

*మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కెజిబివి పాఠశాలలో శుక్రవారం ఐసి డిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపీవో లావణ్య మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆడపిల్లలు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రాష్ట్ర బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు అంజన్‌రావు మాట్లాడుతూ అమ్మాయిలను చదివించి ప్రతిభావంతులుగా తీర్చిదిదే ందుకు ప్రభుత్వం బాలికల కోసం కెజిబివి పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్



సూపర్‌వైజర్ యశోద, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూపారాణి, కెజిబివి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, రమాదేవి, విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*తుంగతుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త:*



ఈ నెల 27, 28 ,29 తేదీలలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. శుక్రవారనీ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు వ్యవసాయ రంగంలో వస్తున్న సమస్యలపై సమరశీలంగా పోరాడుతున్నది,రైతు సంఘం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాడి విజయం సాధించింది అన్నారు.రాష్ట్రంలో వివిధ రైతు సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాల్ని నిర్వహిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలు .స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం పెట్టిన సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి2కు 50 శాతం కలిపి మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలని అన్నారు. రైతు రుణాలు అన్నింటిని ఏకకాలంలో మాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రధానమంత్రి పథకాన్ని 6000 నుండి 18 వేలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్, బుర్ర శ్రీనివాస్, విష్ణుమూర్తి, దేవరాజ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న నల్ల రామరాజుకు ఘన సత్కారం

*రాజపేట, నవంబర్ 25 ప్రభాతవార్త*

రాజపేట ఎంపీడీవోగా చక్కటి విధులు నిర్వర్తించి జిల్లా ఉపాధి కల్పన అధికారిగా పదోన్నతిపై బదిలీ అయి వెళుతున్న నల్ల రామరాజుకు శుక్రవారం రాజపేటలో ఘనంగా సన్మానించి ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా అభినందించారు. మీనాక్షి ఫంక్షన్ హాల్ లో రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వారు నిర్వహించిన నల్ల రామరాజు ఆత్మీయ సత్కారానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి ,అడిషనల్ డి ఆర్ డి ఓ నాగిరెడ్డి ,డి ఎల్ పి ఓ కొమ్మ గళ్ళ యాదగిరి, ఇతర జిల్లా మండల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ,పెద్దలు, జర్నలిస్టులు పాల్గొని సన్మానించారు. ఎంపీడీవో గా నల్ల రామరాజు చేసిన సేవలను కొనియాడారు. వృత్తిలో నిబద్ధతగల నల్ల రామరాజు ఆదర్శనీయుడన్నారు. ఈ సందర్భంగా నల్ల రామ రాజును శాలువా, పూలమాలలు, పుష్పగుచ్చం, ప్రత్యేక జ్ఞాపకాలతో సత్కరించి అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు, అన్ని పార్టీల వారు, జర్నలిస్టులు, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ,వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి ,ఎంపీ ఓ దినకర్, ఏపీఓ పరశు రాములు, ఏవో మాధవి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కార్యదర్శులు, ఏఈఓ లు, మండల ప్రజా పరిషత్ ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం చేసిన ముస్లిం సోదరులు

*కోదాడ రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త*



పట్టణంలోని టీచర్స్ కాలనీలో అయ్యప్ప దీక్షాపరులకు ముస్లిం సోదరులు మునీర్, ముస్తఫాలు శుక్రవారం సద్ది ఏర్పాటు చేశారు. భారతదేశంలో హిందూ ముస్లిం ఐక్యతకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. ప్రతి పండుగలో కులమత భేదం లేకుండా జరుపుకునే ఆనవాయితీ కలదు. రంజాన్ పండుగ పర్వదినాల్లో ముస్లిం సోదరులకు హిందువులు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతుంది. మునీర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని, అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప మాలధారణతో ఆరోగ్యంతో పాటు ఆత్మవిశా ్వసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొగరు రమేష్, గరిణె శ్రీనివాసరావు, చలిగంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వంట.... ఒకే గంట

## ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం
## మధ్యాహ్న భోజన భాధ్యత ప్రధానోపాధ్యాయులదే
## పట్టించుకోని ఉన్నతాధికారులు

*శాలిగౌరారం, నవంబర్ 25 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే మహో న్నత లక్ష్యంతో 2008 నుండి కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని అమలులోకి తెచ్చింది. పేద బాల, బాలికలు పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్లడం మానివేయకూడదనే ఉద్దేశ్యంతో ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ పథకం ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి కనీసంగా సుమారుగా 300 కేలరీలు, 8 నుండి 12 గ్రాముల ప్రోటీన్లు ఉన్న భోజనాన్ని రోజు అందించాల్సి ఉంటుంది. ఇందు కోసం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థికి రోజుకు రూ. 4.97, ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థికికి రూ. 7.45 చొప్పున ఖర్చు చేస్తుంది. 1వ తరగతి నుండి 5వ తరగతి చదివే విద్యార్థికి 100 గ్రాములు, 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు 150 గ్రాముల చొప్పున భోజనాన్ని అందించాల్సి ఉంటుంది. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మధ్యాహ్న భోజనం వండే కాంట్రాక్టు కోసం మహిళా సంఘాలు పోటీ పడుతుండడంతో జిల్లాలో 2570 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి దూరం అవుతున్నారు. జిల్లాలో 998 ప్రాథమిక పాఠశాలలు, 148 ప్రాథమికోన్నత పాఠశాలలు, 258 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 1,03,650 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు



విద్యార్థులు వచ్చే విధంగా ప్రోత్సహించడంతో పాటు పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువగా వస్తారని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాయి. కానీ నిర్వాహకులు మాత్రం ఈ పథకాన్ని నీరుగారుస్తున్నారు. మధ్యాహ్నం భోజనం వండే కాంట్రాక్టు కోసం మహిళా సంఘాలు పోటీపడడం ద్వారా జిల్లాలో చాలా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆగిపోయింది. కొన్ని పాఠశాలల్లో గిట్టుబాటు కాక నిర్వాహకులు మానేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతే తప్ప అక్కడ మధ్యాహ్న భోజనం ప్రారంభం కావడం లేదని పిల్లల తల్లిదండ్రులు చెబు తున్నారు. గతంలో కట్టంగూరు మండలం అయిటిపాముల ఉన్న పాఠశాల, చిట్యాల మండలంలోని ఎలికట్టె ఉన్న పాఠశాల, ఏపూర్ ఉన్నత పాఠశాలల కూడా ఇదే పరిస్థితి నెల కొనడంతో ఉన్నతాధికారులు వెళ్లి నిరా వ హకులతో మాట్లాడి మళ్లీ మధ్యాహ్న భోజనాన్ని ప్రారం భించారు. వారానికి మూడు రోజులు సోమవారం, బుధవారం, శుక్ర వారంలో ఉడకబెట్టిన గ్రుడ్డు పెట్టవలసి ఉంటుంది. అది కూడా అంతంత మాత్రంగానే జరుగుతుంది. అంతే కాకుండా జిల్లాలోని కొన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఒకే కాంపౌండ్‌లో ఉండడం ద్వారా మధ్యాహ్న భోజన నిర్వాహకులు రెండు పాఠశాలలకు కలిపి ఒకే వంట వండుతూ సమయపాలన పాటించ కుండా ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# కుల వృత్తులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

*నల్లగొండ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త*



కుల వృత్తులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హైద్రాబాద్ రోడ్డులో ఉన్న విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం అదనపు భవన నిర్మానం కోసం రూ. 20 లక్షలు తన నిధుల నుండి మంజూరు చేసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విశ్వబ్రాహ్మణులను రాజకీయంగా ఆర్థికంగా ఆదు కుంటున్నట్లు తెలిపారు. పేద విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు వసతి గృహం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ ఉట్కూరి వెంకట్‌రెడ్డి, తెరాస నాయకులు రావుల శ్రీనివాసరెడ్డి, వసతి గృహం అధ్య క్షుడు కూరెళ్ల రమణాచారి, ప్రధాన కార్యదర్శి కాసోజు శంకరాచారి, కోశాధి కారి సొల్లేటి కొండయ్య, ఉపాధ్యక్షులు గుంటోజు బ్రహ్మాచారి, ఆ సంఘం నాయకులు కాసోజు విశ్వనాథం, తరునోజు కృష్ణ, మహేశ్వరం వెంకటాచారి, దానోజు యాదగిరి, కొండోజు పుల్లయ్య, పెరికేట వెంకటాచారి, రథం వెంకటరత్నాచారి, కూరెళ్ల మదనాచారి, రాగిపని విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# యూనివర్సిటీ సర్టిఫికెట్లు ఇక నుండి ఆన్‌లైన్‌లోనే

*నల్లగొండ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త*

నేటి నుండి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్టిఫికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే ధరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి తెలిపారు. రిజిస్టర్ తుమ్మా కృష్ణారావు, కంట్రోలర్ డాక్టర్ మిరియాల రమేష్‌లతో తన కార్యాలయంలో స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. డిగ్రీ, పిజి విద్యార్థులు తమ మార్కుల మెమోలు, మైగ్రేషన్ తదితర ధృవపత్రాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే ధరఖాస్తు చేసుకుని తమ వివరాలన్ని పొందుపరచి సంబంధిత ధృవపత్రాలు జతపరచి తగు రుసుము చెల్లించి తమ సర్టిఫికెట్‌లను పోస్టల్ ద్వారా ఇంటి వద్దనే పొందే సదుపాయం అందుబాటులోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆన్‌లైన్ ధరఖాస్తుల వల్ల విద్యార్థులు తమ విలువైన సమయాన్ని, డబ్బును ఆదా చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులు తమ ధరఖాస్తు యొక్క స్థితిని సైతం ఆన్‌లైన్‌లో పర్యవేక్షించుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులను బట్టి సాంకేతికను ఉపయోగించి నిర్ణీత కాల వ్యవధిలో త్వరితగతిన పారదర్శకంగా విద్యార్థులకు



సేవలందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య అల్వాల రవి, డాక్టర్ అనురాధ, డాక్టర్ ప్రవళిక, డాక్టర్ హరీష్‌కుమార్, డాక్టర్ చిలుకూరి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పుడమి సాహితీ వేదిక మరింత అభివృద్ధి చెందాలి

*కనగల్, నవంబర్ 25 ప్రభాతవార్త*



అన్ని రంగాలలో సేవలు అందిస్తున్న వారికి పురస్కారాలు అందజేస్తున్న పుడమి సాహితీ వేదిక మరింత అభివృద్ధి చెందాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తనూ క్యాంపు కార్యాలయంలో పుడమి సాహితి వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న వారికి 2022 సంవత్సరానికి గాను మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అందజేసి మాట్లాడారు. వివిధ రంగాల్లో సేవ చేస్తున్న వారికి పుడమి సాహితీ వేదిక అవార్డులు అందజేయడం ఎంతో స ంతోషకరంగా ఉందన్నారు. పుడమి సాహితీ వేదిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో సేవలందించిన 20 మందికి అవార్డులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మహ్మద్ మునీర్ అహ్మద్ షరీఫ్, కవి మునాస వెంకన్న, జనయేత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన మార్కెట్ నూతన పాలకవర్గం

*శాలిగౌరారం, నవంబర్ 25 ప్రభాతవార్త*

శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం శుక్రవారం కొలువుదీరింది. చైర్మన్‌గా మామిడి తేజస్వినిని జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వైస్ చైర్మన్‌గా గుజలాల్ శేఖర్‌బాబు, డైరెక్టర్లుగా సామ చంద్రారెడ్డి, పుట్ట భద్రయ్య, కారింగుల పాండు, సకినాల నర్సయ్య, శేషరాజుపల్లి వెంకన్న, కల్లెట్లపల్లి వీరయ్య, దండ నర్సిరెడ్డి, అంకర్ల సత్తయ్య, వంగూరి మల్లేష్, తానం జోజిరెడ్డి, బెల్దె రమేష్ 12 మంది డైరెక్టర్లతో ప్రమాణ సీ ్వకారం చేయించారు. నూతన పాలకవర్గ ప్రమాణ సీ ్వకారోత్సవంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా నుండి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, రాష్ట్ర నాయకులు శశిధర్‌రెడ్డితో కలిసి ఓపెన్ టాప్ జీపులో ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నూతన పాలకవర్గం కమిటీని ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు ఘనత సిఎం కెసిఆర్‌దేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ కరువు నేలకు సాగు నీరు అందించి రైతులను ఆదుకున్నది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గంతో పాటు జిల్లాకు సాగు నీరు అందించడంలో సిఎం



కెసిఆర్‌తో పాటు మ ంత్రి జగదీష్‌రెడ్డి కృషి గొప్పదని కొనియాడారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఖాసింబీ, లింగాల కళమ్మ శ్రీనివాస్, ఎంపిటిసి మాదగోని కవిత రామలింగయ్య, ఉపసర్పంచ్ గుండ్లపల్లి సైదులుతో పాటు సుమారు 500 మంది నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరుతున్నారన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌లు పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బాలికల సంరక్షణకు ప్రభుత్వం కృషి

*కేతేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడివో రమేష్ దీన్‌దయాళ్ మాట్లాడుతూ తగ్గిపోతున్న బాలికల లింగ నిష్పత్తిని పెంచి, ఆడ శిశువుల జననాల సంఖ్యను పెంచడమే బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమ లక్ష్యమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 1000 మంది బాలురకు 919 మంది బాలకలు మాత్రమే ఉన్నారని, బాలికల్లో పౌష్టికాహార లోపం ఆందోళనకర స్థాయిలో ఉందన్నారు. పనిచేసే చోట మహిళలకు రక్షణ కల్పించడం, సుకన్య సమృద్ధి యోజన పథకం అమలు చేయాలని కోరారు. ఆడపిల్లలు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అమ్మాయిలను చదివించి ప్రతిభావంతులుగా తీర్చిదిదే ్దందుకు ప్రభుత్వం బాలికల కోసం కెజిబివి పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, ఝాన్సీరాణి, సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

*మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల అధ్యక్షుడు ఏర్పుల యాదయ్య శుక్రవారం ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్ కార్డులు లేని వారికి నూతనంగా జాబ్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు తగిన మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఏడాదికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు వారీ వేతనంగా రూ. 600 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొట్టం యాదయ్య, పిట్టల రమేష్, మైల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు ఇస్త్రీ పెట్టల పంపిణీ

*చండూరు రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నెర్మట గ్రామానికి చెందిన రజకులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న తన స్వంత ఖర్చులతో ఇస్త్రీ పెట్టెలను అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రజకులకు ప్రభుత్వం 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండడంతో రజకుల కోరిక మేరకు ఉచితంగా ఇస్త్రీ పెట్టెలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రజకులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల మహాసభలను జయప్రదం చేయాలి

*కనగల్, నవంబర్ 25 ప్రభాతవార్త*

ఈ నెల 26న మండల కేంద్రంలోని వేముల నాగయ్య భవన్‌లో జరగనున్న సిఐటియు మండల 7వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కానుగు లింగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డితో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున సంఘ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

*నల్లగొండ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త*

బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప దీక్షాపరులకు, ఆంజనేయ స్వామి మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ముషంపల్లి రోడ్డు ఆంజనేయస్వామి గుడి వద్ద దీక్షాపరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, బండారు ప్రసాద్, వర్షిత్‌రెడ్డి, వన్‌టౌన్ సిఐ గోపి, బిజెపి నాయకులు నారాయణ, శ్యామ్‌సుందర్, చాంద్ సాహెబ్, సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న అయ్యప్ప మహా పడిపూజ

*భువనగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త :*



ఈ నెల 26న మార్కెట్ యార్డ్ గంజ్‌లో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించ బడుతుందని 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి చెన్న మహేష్ స్వామి, గాదె శ్రీనివాస్‌ల ఆద్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు బారీ సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

## గొడకొండ్లలో పడకేసిన పారిశుద్ధ్యం

- స్పెషల్ అధికారుల పర్యవేక్షణ లోపం
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

*చింతపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని గొడకొండ్ల గ్రామంలోని పలు వార్డులలో పారిశుద్ద్యం పేరుకు పోయి ప్రజలు పరేషాన్‌అవుతున్నా గ్రామ పంచాయితీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పట్టింపు లేకపోవడం గమనార్హం. గొడకొండ్ల గ్రామ పంచాయితీ పరిధిలోగల బస్టాండ్ సమీపం లోని భారత్ జూనియర్ కళాశాల వెళ్లే వీధి పూర్తిగా బురదమయమైఒక పక్క పారిశుద్ద్యం చెత్త, రోడ్డుపై మురుగు నీరు చేరి దర్శనమిస్తున్నా ఇటు వార్డు మెంబర్‌గానీ, పంచాయితీ కార్య దర్శిగానీ, స్థానిక సర్పంచ్‌గానీ ఈ వీధివైపు చూడక పోవడంతో ఆ వీధి ప్రజలు దుర్గంధ వాసనతో తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొవలసిన దుస్థితి నెలకొంది. మేజర్ గ్రామపంచాయితీగా 4 వేలపైచిలుకు జనాభా దాటుతున్నప్పటికీ ప్రజలు నూతన ఇండ్లను ఏర్పాటు చేసుకోవడంతో సరైన డ్రైనేజీలు లేక రోడ్లపైనే మురుగు నీరు చేరి చుట్టు పక్కల వారికి దుర్గంధం వెదజల్లుతుంది. దీనికి తోడు ప్రతినిత్యం భారత్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ వీధి నుండి కాలేజీకి వెళ్లాలంటే తీవ్ర అవస్థలు ఎదుర్కొనవలసి వస్తుంది. ఈ విషయమై పలు మార్లు వార్డు సభ్యుల దృష్టికి, సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి దృషి ్టకి ప్రజలు తీసుకెళ్లినప్పటికీ సమస్యను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ





వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ ప్రతి ని త్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరించాల్సి ందిపోయి హైద్రాబాద్‌లో నివాసం ఉంటూ సమస్యలను గాలికి వదిలేసి కొంత మంది వ్యక్తులకు అప్ప జెప్పడంతో వారికి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పారిశుద్ధ్యాన్ని పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేసు ్తన్నారని వారు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. అదేవిధంగా నిత్యం పారిశుద్ధ్య కార్మికులచే సాగర్–హైద్రాబాద్ రహదారి, మర్రిగూడ సెంటర్ నుండి బస్టాండ్ వరకు మాత్రమే పారి శుద్ధ ్య పనులు చేయిస్తూ వీధులను శుభ్ర పరచడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. వీధులలో ఎక్కడి చెత్త అక్కడే కూరుకుపోతున్నా పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఆ నిధులను దుర్వి నియోగ పరుస్తున్నారు తప ్ప మురికి కూపాలుగా ఎక్కడికక్కడే పేరుకు పోతు న్నాయని ప్రజలు ఆరోపిస్తునా ్నరు. గ్రామ పంచాయితీ పారిశుద్ద్యంపై స్పెషల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ సమస్య నెలకొంటుందని ప్రజలు పేర్కొం టున్నారు. ఇకనైనా సంబంధిత మండల ఎంపిడివో, పంచాయితీ అధికారులు, సర్పంచ్ చొరవ తీసుకొని గ్రామంలో పేరుకు పోతున్న పారిశుద్ధ్య సమస ్యలను వాడవాడలా తిరిగి పరిష్కరించాల్సి న అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

## మానవ హక్కుల వేదిక 9వ మహాసభలను జయప్రదం చేయాలి

*కేతేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త*

మానవ హక్కుల వేదిక 9వ మహాసభలు ఈ నెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక నకిరేకల్ భాద్యులు అక్కినపల్లి వీరస్వామి తెలిపారు. కేతేపలి ్ల మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు అవసరమయ్యే గాలి, నీరు, భూమి, సహజ వనరులు మొదలగు సమస్త ప్రకృతి వనరులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాపలాగా చుట్టి వారి వారి అనుయాయులకు కానుకగా కట్టబెడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సి న కోర్టుల వైఖరి ఇంత కాలం ఇచ్చిన తీర్పులు రాజ్యాంగ మౌళిక సూత్రాలను మార్చే విధంగా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, వనరుల సద్వినియోగం తదితర ప్రజాస్వామిక హక్కుల వంటి అంశాలే రాజకీయ వేదిక మీద ఉండాలని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఆగలేదు, అంతే కాకుండా గ్రామాల్లో బెల్టుషాపుల పేరుతో మద్య వయస్సు యువత నుండి ముసలి ముతకా అందరినీ మద్య తెలంగాణగా ప్రభుత్వం మార్చిందని, కేవలం మద్యం మీద వచ్చే రాబడినే చూసుకుంటుందని తద్వారా పల్లెల్లో నేరాల సంఖ్య పెరిగిపోయిందని విమర్శించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరిట తెచ్చిన పోర్టల్‌తో గ్రామాల్లో భూ తగాదాలు పెరిగాయని అధికార, ప్రభుత్వ నేతల ఆధిపత్య ధోరణుల ద్వారా రూతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సే ్వచ్ఛగా జీవించే హకు ్కకై బుద్ధజీవులంతా గొంతు కలపడం కోసం ఈ వేదిక పనిచేస్తుందని, అందరూ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేదిక సభ్యులు పోరండ్ల సైదులు, వడ్డానపు సైదులు, మధుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మిటింగ్‌లకు పంపిన కాలేజిలపై చర్యలు తీసుకోవాలి

*భువనగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త :*

తల్లిదండ్రుల మరియు పై అధికారుల అనుమతి లేకుండా విద్యార్థులను పార్టీ మీటింగ్‌లకు పంపించిన కళాశాలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మైనార్టీ నాయకులు ఇంటర్మీడియట్ అధికారికి వినతిపత్రం సమర్పించారు.



ఈ నెల 24న సాయి కన్వెన్షన్ హాల్‌లో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఆద్వర్యంలో జరిగిన మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు, పై అధికారుల అనుమతిలేనిదే పట్టణానికి చెందిన అన్ని కాలేజీలు పంపించడం జరిగిందని విద్యార్థులను వారి సమస్యల పట్ల వారి హక్కుల కొరకు పోరాటం చేయడానికి మాత్రమే పంపించే వారని రాజకీయ సమావేశాలకు పంపించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో మజార్ బబ్లూ, ఇంతియాజ్, ఇస్తియాక్, లయక్ అహ్మద్, సల్మాన్, రావుల రాజు, సిరాజ్, ఇసి ్తయాక్, ఖాజామ్, బాబ, చంద్రగిరి వెంకట్, ఎండి.షకీల్, ఎండి.రుజ్వాల్, శంషుద్దిన్, నరేష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలను జయప్రదం చేయండి

*భువనగిరి టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :*




తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీలో డిసెంబర్ 13 నుండి 16 వరకు నిర్వహించనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ 17వ అఖిలభారత మహా సభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కమిటి ఆద్వర్యంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అద్యక్షులు చింతల శివ శుక్రవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎస్‌ఎఫ్‌ఐ విద్యారంగ సమస్యల మీద సమర శీల పోరాటాలు నిర్వహిస్తుందని, శాస్త్రీయ విద్యావిధానం కోసం అలు ఎరుగని పోరాటం చేస్తుందన్నారు. కెజి టు పిజి విద్య అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని దేశంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులు నేహాల్, నాయకులు ఈర్ల కార్తీక్, వెంకటరమణ, సాయిచరణ్, సాయి, రాజేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీసి, అభివృద్ధి విచ్ఛిన్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## కెసిఆర్‌ను ఒకే వైపు చూశారు, రెండో వైపు చూడాలనుకుంటే మాడిపోతారు

### ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

*రాజపేట, నవంబర్ 25 ప్రభాతవార్త*



దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బ తీస్తూ, అభివృద్ధి విచ్ఛినకరం చేస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ముందుగానే గమనించి అప్రమత్తమైన ముఖ్య మంత్రి కేసీఆర్ వల్ల తెలంగాణాలో బిజెపి నాటకాలు, కుట్రలు, కుతంత్రాలు సాగడం లేదని, కెసిఆర్ ను ఒక వైపే చూశారని రెండో వైపు చూడాలనుకుంటే మాడిపోతారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి – బువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆమె మాట్లాడారు. మావోయిస్టులకు ఒక సిద్ధాంతం ఉంటుందని, చెడుపై పోరాటం చేస్తారని, టెర్రరిస్టులు దేశాన్ని విచ్చినం చేసేం దుకు మతాన్ని రెచ్చగొడుతూ ఉంటారని కానీ బిజెపి మాత్రం అధికార దాహంతో దేశంలో శాంతి నెలకొనకుండా మతాలను టార్గెట్ చేస్తారని అన్నారు. గతంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ఎల్. కె. అద్వానీ, వాజ్ పెయ్ లపై కొంత గౌరవం ఉండే దని, కానీ ప్రస్తుత బిజెపి మోడీ ప్రభుత్వంతో బిజెపి అంటేనే అసహ్యం ఏర్పడిందని, దేశంలోనే కాక ప్రపంచంలోని ఇతర దేశాల వారు కూడా మోడీ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలలో ప్రభు త్వాలను కూలదొల్చి అక్రమ మార్గంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మరో మూడు రాష్ట్రాలు ఢిల్లీ ,వెస్ట్ బెంగాల్, పంజాబ్ లలో కూడా ప్రభుత్వాలను కూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కుతంత్రాలు పన్నారని తెలిపారు. మొదటగా ఆర్‌ఎస్‌ఎస్ వారు రంగప్రవేశం చేసి దేశభక్తి పేరుతో, దుర్గామాత ఊరేగింపులతో ఇతర పూజల పేరుతో ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తారని అందుకోసం గ్రామాలలో ఆర్ ఎస్ఎస్ కమిటీలను కూడా వేస్తారని తర్వాత బిజెపిని రంగ ప్రవేశం చేపిస్తారని గొంగిడి సునీత విమర్శించారు .ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఎంపీగా ఉంటూ మతం పేరుతో చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేస్తు న్నారని, ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలతో తెలంగాణ రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం హిందూ, ముస్లింల మధ్య అనవసరంగా గొడవలు అయ్యే ప్రమాదం ఉన్నాయని వివరించారు. ఇదే తరహాలో ఎమ్మెల్యే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్త పై వ్యాఖ్యలు చేసి జైలు పాలయ్యారని ఆమె గుర్తు చేశారు. బిజెపిలో చేర్చుకునేందుకు బెది రింపులు, బ్లాక్మెయిల్, బుజ్జగింపులు, తప్పుడు ప్రచారాలు అవసరమైతే ఈ.డి,ఐ.టి సోదాలు ఇలా దిగజారుడు విధానాలను బిజెపి నాయకులు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే తరహాలో మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ దాడులు చేయిస్తున్నారని ఏం చేసినా టిఆర్ఎస్ నాయకులు భయపడే ప్రసక్తే లేదని హెచ్చ రించారు. తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్య వంతులని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కు ఉందని, టిఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారి బిజెపి చేస్తున్న ప్రజాస్వామ్య విధానాలను ఎండగడుతూ, దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అప్పుల ఊబిలో నుండి విముక్తి చేసేందుకు కేసిఆర్ నడుం బిగించారని అందరూ ఆయన వెంట ఉండి దేశాన్ని బిజెపి నుండి కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 106 స్థానాల్లో డిపాజిట్ గల్లంతైన విష యాన్ని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. వేలకోట్లు రూపాయల కాంట్రాక్టులు అప్పగించి మునుగోడులో అనవసరంగా ఉప ఎన్నికలు తెచ్చిన అపకీర్తి బిజెపి మూట కట్టుకుందని, ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని మరోసారి నిరూపిత మైందని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చెప్పారు. టిఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని బిజెపి నాయకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అసత్య ప్రచారాలు మాను కోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, చాకలి ఐలమ్మ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేశ, టౌన్ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల శాఖ అధ్యక్షులు నాగేర్తి రాజిరెడ్డి, బిల్ల శ్రీనివాసులు ,మోత్కుపల్లి ప్రవీణ్, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం ,చంద్రయ్య, గొల్లపల్లి సాయి, ఎర్ర గోకుల రాజు, పంబ కర్ణాకర్, ఎడ్ల నరేష్ రెడ్డి ,కిషన్, బూర్గు భాగ్యమ్మ, రామచంద్రారెడ్డి ,దేవి ,విజయ, గోపగాని శ్రీనాథ్ తదితరులున్నారు.

# రఘునాథపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ

## 400 మంది నాయకులు టిఆర్ఎస్‌లో చేరిక - డిసిసిబి ఛైర్మన్

*యాదగిరిగుట్ట, నవంబర్ 25 ప్రభాతవార్త*



యాదాద్రి బువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ చేనేత నియోజకవర్గ కన్వీనర్, జాతీయ చేనేక ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కటకం వెంకటేష్ నాయ కత్వంలో పాల సంఘం ఛైర్మన్ గోరింకల సత్యనారాయణ , కాంగ్రెస్ నాయకులు లోక శ్రీశైలం , కటకం వెంకటేశం, పుట్టబత్తిని మల్లేష్, మల్లి కార్జున్ , కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు గార్లతోపాటు మరో 400 మంది కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఛైర్మన్ తెలంగాణ రాష్ట్ర సహకార ఆఫీస్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసం గొంగిడి నిలయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ రాజ పేట మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు బింగి అశోక్ ,రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, రఘునాథపురం గ్రామ ఉపసర్పంచ్ పల్లి ప్రవీణ్ గౌడ్, రఘునాద పురం గ్రామ శాఖ అధ్యక్షులు కొండెం రాజు, మండల కోశాధికారి కటకం స్వామి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డి. మహేందర్ గౌడ్, భోగరాజు, బింగి పాండు, కర్ణాకర్, బాలరాజు ,కార్తీక్ గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామి వారి గరుడ వాహనసేవను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తం తు కార్యక్రమాన్ని వంద లాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొ ండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆం జ నేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ విరాళం

*నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మొక్కా కోటేష్ ఉన్నత పాఠశాలకు రీచార్జిబుల్ హ్యాండ్ మైక్‌ను శుక్రవారం ప్రధానో పాధ్యా యుడు యల మర్తి శౌరికి అందజేశారు. పూర్వ విద్యార్థి కావడంతో పాఠశాలకు రూ. 6500 విలువ చేసే హ్యాండ్ మైక్‌ను అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కోటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, మోతీలాల్, అశోక్‌గౌడ్, ఉమావతి, ప్రకాష్‌రెడ్డి, అక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలి

*చిట్యాల రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణ కేంద్రంలోని ఎన్‌జి కళాశాలలో ఈ నెల 27న నిర్వహించనున్న తెలంగాణ రైతు సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన రైతు సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సంఘ నాయకులతో కలిసి మహాసభ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఈ బహిరంగ సభకు రైతు సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోక్ దావలే, ప్రధాన కార్యదర్శి హన్నన్ మెల్లా, పలువురు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి శీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం నాయకులు భీమిడి చంద్రారెడ్డి, మహ్మద్ జహంగీర్, కత్తుల యాదయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎని ్నకల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే నెరవేర్చాలని టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే 15 రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. చండూరు రెవిన్యూ డివిజన్, 100 పడకల ఆసుపత్రి, నూతన రోడ్ల ఏర్పాటు, భూనిరా ్వసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి గెలుపొందిన టిఆర్ఎస్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకటయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పగడాల లింగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, నాయకులు చిన్నబూరల మల్లేష్, కాశ యాదయ్య, కాసర్ల అంజయ్య, శ్రీనివాసరావు, బాల తదితరులు పాల్గొన్నారు.



# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై బలమైన పోరాటాలు నిర్మించాలి

## సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ పిలుపు

*దేవరకొండ, నవంబర్ 25, ప్రభాతవార్త:*

దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్య విధానంతో ఎంతోమంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే హక్కును కోల్పోతారని వెంటనే నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి డేవిడ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు నూనె సురేష్ అధ్యక్షతన జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) నల్లగొండ జిల్లా 23వ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు, ప్రజలందరికీ విద్యను అందించాలనే ఆకాంక్షలను ఈ నూతన విద్యా విధానం వ్యతిరేకిస్తుందన్నారు. విద్య వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు , వికలాంగులకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఈ జాతీయ విధానం ఉందని దుయ్య బట్టారు. ఒకటే పరీక్షలు నిర్వహించే సంస్థ, రెగ్యులేషన్ సంస్థ, అక్రిడేషన్ సంస్థ, ఒకటే ప్రమాణాలు నిర్ణయించే సంస్థలను స్థాపించడం వలన రాష్ట్రాల హక్కులను కాల రాసిందని అన్నారు. అంతేకాకుండా స్కూలు ,కాంప్లెక్స్ పేరు మీద పరిసరాల గ్రామాలలోని బస్తీలలోని ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్య, సెకండరీ విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించడం లేదన్నారు. ఈ నూతన విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను, విదేశీ విద్యాలయాలను అనుమతిస్తారని అన్నారు. పాఠశాల విద్యలో బోర్డ్ ఆఫ్ గవర్నర్ పేరు సాకుతో సామాజిక కార్యకర్తలు, కౌన్సిలర్ లు, సీనియర్ సిటిజెన్ ల ముసుగులో పెద్ద ఎత్తున సంఘ పరివార్ కార్యకర్తల నియామకం జరుగుతుందన్నారు. మండలాలలో, జిల్లాలో ఉన్న కళాశాలలో ప్రవేశాలకు దేశమంతటికి వర్తించేలా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తో ఒకే పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఈ జాతీయ విద్యా విధానంలో ఉన్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటారని తెలిపారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై బలమైన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని, ఆ వైపుగా పిడిఎస్యు దేశంలో, రాష్ట్రంలో పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వి శ్రీకాంత్, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్, జ్వాల వెంకటేశ్వర్లు, బొంగరాల నరసింహ, అంబటి చిరంజీవి, ఉదయగిరి, సైదులు, పోతే పవన్, అనిల్, గౌతమ్ ,రవీందర్, నూనె కళ్యాణ్ ,హరీష్, రాకేష్, శిరీష, పల్లవి, కామేశ్వరి, రమ్యశ్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.



# ఆరవ రోజు, 13 వార్డులు, 60 కిలోమీటర్ల పాదయాత్ర

## 25,40వ వార్డులలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి పాదయాత్ర

*సూర్యాపేట, నవంబర్ 25, ప్రభాతవార్త:*

పట్టణంలోని 40,25వ వార్డులలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆరవ రోజు, 13 వార్డులు, 60 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని అన్నారుడ్రెయినేజీ లు శుభ్రం చేయకపోవడం వలన వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వార్డులలో దోమల మందు కొట్టడంలేదని, దోమలు విపరీతంగా వున్నాయని అన్నారు. పారిశుధ్య కార్మికులు అధికార పార్టీ నాయకుల ఇండ్లలో పనిచేస్తున్నారని విమర్శించారు. పట్ ్టణంలో 15 వేల మంది పేదలు ఇండ్ల కొరకు ఎదురుచూస్తున్నారని, ఇప్పటివరకు కేవలం191 మందికి మాత్రమే డబల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చారని అన్నారు. తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని, ఉద్యోగాలు వస్తాయని ప్రజలు ఆశించారని, కాని గత తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యే గా గె లిచిన తరు వాత పేదలం దరికి ఇళ్లు కట్టించి ఇసా ్తనని చె ెప్పారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ లు



షఫిఉల్లా, వె లు గు వె ంక ్న, నామా ప్ర వీణ్, ర మే ష్ నా యుడు, గ ట్టు శ్రీని వాస్, బంటు చొక్క య్య, స్వామి నాయ ుడు, శ్రీవ ్నా రాయణ, ఫరూక్, బబ్బం విజయ్, పోల



గాని క్రష్ణ, ధర్మా నాయక్, ఉపేందర్, యాట వెంకన్న, శ్రీదేవి, ఇండ్ల వెంకట లక్ష్మమ్మ, రంజిత, కోడి సత్యనారాయణ, ఎన్ ఎస్ యుఐ శ్రీకాంత్, మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూములపై గ్రామసభ

### ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే: ఎంపిపి సరళహన్మంతరెడ్డి

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త*

అటవీభూములను గత కొనే ్నళ్ళుగా సాగు చేసు ్తన్న గిరిజన రైతులకు పట్టాలిచ్చేందుకు ప్రభుత ్వం చేపట్టిన పోడు భూములు సర్వేలో భాగంగా మిర్యాలగూడ మండలం అలగడప గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర ్వహించారు. ఎంపిపి నూకల సరళహన్మంతరెడి ్డ,మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిల అధ ్వర్యంలో నిర ్వహించిన సభలో దరఖాసు ్తదారుల వివరాలు అర్హతలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత ్వ మార్గ ్దర్శకాలకు అనుగుణంగా రెవినూ ్య, అటవీ, పంచాయతీరాజ్‌శాఖలు పోడుభూముల క్షేత్రస్థాయిలో సర్వే ్వ చేపటి ్టనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, జడ్‌పిటిసి తిప ్పన విజయసింహారెడి ్డ, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెటి ్ట రామకృష ్ణ,తహశీలా ్ధర్ అనిల్‌కుమార్, ఎంపిఓ వీరారెడి ్డ, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గోవా మద్యం పట్టివేత...ఇద్దరు నిందితుల అరెస్ట్

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 25 ప్రభాతవార*

గోవా నుంచి అక్రమంగా తెచి ్చ మిర్యాలగూడలో విక్రయిసు ్తన్న మద్యం సీసాలను, మద్యం రవాణా చేసు ్తన్న ఇద్ ్దరిని ఎకై ్సజ్ పోలీసులు శుక్రవారం అరెస్ ్ట చేసి రిమాండ్‌కు పంపించారు. ఎన్‌ఫోర్ ్సమెంట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్‌ఫోర్ ్సమెంట్ నల్లగొండ జిల్లా అసిస్ ్టంట్ కమిషనర్ ఎ.శంభుప్రసాద్, ఈఎస్ కిషన్‌ల ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డుపై ఎన్‌ఫోర్ ్సమెంట్‌టీమ్, మిర్యాలగూడ ఎకై ్సజ్ సిబ ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నేపధ్యంలో కారులో మద్యం తరలిసూ ్త దామరచర ్ల మండలం పుట ్టలగడ ్డకు చెందిన రూపావత్ శ్రీరాం, మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండాకు చెందిన రమావత్ సురేష్‌లు పట్టుబడినట్లు చెప్పారు. వారి నుండి ఇంపిరియల్ బ్లూ(60),బ్లె ండర్‌హైడ్(36), రాయల్‌స్టాగ్(72) బాటిళ ్ల, కారును మిర్యాలగూడ ఎకై ్సజ్ పోలీస్‌సే ్టషన్‌లో అప ్పగించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని అక్రమ మద్యం తరలిసు ్తన్న ఇద్ ్దరిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు స్థానిక ఎకై ్సజ్ సిఐ నజీర్ తెలిపారు. ఈ దాడులో ్ల ఎన్‌ఫోర్ ్సమెంట్‌టీం సిఐలు భరత్‌భూషణ్ ఎన్.నాగార్జునరెడ్డి , అదే విధంగా ఎస్‌ఐలు రామకృష ్ణ, రాఘవేందర్, శివకృష ్ణ, లోక్‌సిబ ్బంది అయూబ్ అహ్మద్, శ్రీనివాస్, నాగరాజు, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, రమేష్, చందన పాల్గొన్నారు.



## సామాజిక సేవతో ప్రత్యేక గుర్తింపు

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త*

సామాజిక సేవతో సంఘంలో ప్రత్యేక గుర్ ్తింపు, గౌరవం లభిసా ్తయని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్ ్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో మానవత ్వం పరిమళించు మహానీయుల కార్యక్రమంలో ఆయన అతిధిగా పాల్గొని నల ్లగొండ ప్రభుత ్వ ఆసుపత్రి జనరల్ సర్జన్ ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పుల్లారావు, పట్ ్టణానికి చెందిన ప్రజావైద్యుడు డాక్టర్ రాజులను ఘనంగా సన్మానించారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కొందరికి మాత్రమే సామాజిక స్పృహ ఉంటుందని, ఈ దిశగా సేవ చేసు ్తన్న డాక్టర్లు పుల్లారావు, రాజులను ప్రతి ఒక ్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత ్త ముడుంబై రామానుజాచార్యులు, తెలుగు అధ్యాపకులు చంద్రయ్య, లయన్స్ సభ్యులు రవీందర్‌గౌడ్, అనంతరెడి ్డ, రాంబాబు, లక్ష్మీకాంతంగుప ్త



# టిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

## ఎమ్మెల్యే సమక్షంలో 30మంది యువకులు టిఆర్ఎస్‌లో చేరిక



పెద్దఅడిశర్లపల్లి,నవంబర్25,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.శుక్రవారం నాడు మండలంలో మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగాంగా అంగడిపేట గ్రామపంచాయతిలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది యువకులు కుటుంబాలు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమా పథకాలకు ఆకర్షితులై పలువులు పార్టీలో చేరుతున్నారు.ప్రతీ టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా,మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి,టిఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి, సర్పంచులు తోటకూరి పరమేష్,సర్పంచులు కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి,కడారి శ్రీనివాస్ యాదవ్,శీలం శేఖర్‌రెడ్డి,మునగాల అంజిరెడ్డి,వెంకటేష్,ఎంపీటీసీలు మేగావత్ బన్సిలాల్, మైనం సంధ్యాజానయ్య,మద్దిమడుగు కళమ్మకర్ణయ్య,బోడ్డుపల్లి కృష్ణ,మహేందర్,సుదాకర్ గౌడ్,శ్రీను,కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

## కోదండపురం ఆలయ కమిటి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్



పెద్దఅడిశర్లపల్లి,నవంబర్25,ప్రభాతవార్త: దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు,శుక్రవారం నాడు మండలంలోని కోదండపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వకస్వామి దేవాలయంలో ఆలయ కమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటి సభ్యులు,టిఆర్ఎస్ మండల నాయకులకు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు, అనంతరం కోదండపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం కమిటి చైర్మన్‌గా మాజీ మార్కెట్ కమిటి సభ్యులు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ ఆలయ కమిటి చైర్మన్‌గా,సభ్యులు ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే సమక్షంలో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,తెలంగాణ ప్రభుత్వం దేవాలయల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు,అనంతరం నూతన ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి కోసం శక్తివంతన లేకుండా కృషి చేస్తాన్నానని,అదే విధంగా నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రవిందర్‌కుమార్,ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డికి,ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యాల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా.మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి, సర్పంచులు మైనం రాణీవెంకటయ్య,పావనిపరమేష్,శీలం శేఖర్‌రెడ్డి,కల్గూరి శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీటీసీలు మైనం సంధ్యాజానయ్య,మద్దిమడుగు కళమ్మకర్ణయ్య,దేవాలయం ఇన్స్‌పెక్టర్ వెంకటలక్ష్మి,టిఆర్ఎస్ నాయకులు లచ్చిరెడ్డి, బోయ సుధాకర్‌రెడ్డి,సుదాకర్‌గౌడ్,శ్రీను, మహేందర్,కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# అలయ పునరుద్దరణ చేయడం హర్షనీయర్



హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 25: అనుముల మండలం పేరూరు గ్రామంలోని అతిపురాతన 1100 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం పునరుద్దరణకు గ్రామస్థులు పూనుకోవడం హర్షనీయమని ప్రసిద్ది స్థపతి యాదగిరిగుట్టలో యాదాద్రి అలయాన్ని పునరుద్దరణ చేసిన శ్రీ శ్రీనివాసన్ సుందర్ రాజన్ అన్నారు. శుక్రవారం పునర్ నిర్మాణం కమిటీ గౌరవ అధ్యక్షులు సీఐ అర్కపల్లి అంజనేయులు అధ్వర్యంలో అయన అలయాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అధ్యాత్మికత వెల్లివిరియాలంటే నూతన అలయ నిర్మాణాలతో పాటు మరుగున పండిన పురాతన అలయాలను పునర్‌నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. అనంతరం అలయ నిర్మాణం కోసం చేపట్టే పలు సూచనలు, సలహాలను తెలియజేసి విరాళాన్ని అందజేశారు. అదే విధంగా అలయ పునర్‌నిర్మాణం నక్షత్రం, కరపత్రాలు, విరాళాల రసీదు పుస్తకాలను అవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యడవల్లి సుధారాణినాగరాజు, శివాలయం దేవస్థాన చైర్మన్ రాయనబోయిన రామలింగయ్య, కమిటీ సభ్యులు యడవల్లి శంకర్, యడవల్లి పాపయ్య, మనిమద్ది శంకర్, జానపాటి రామలింగయ్య, పసుల ప్రసాద్, భైరు సైదయ్య, మంగయ్య, పర్వతాలు శ్రీనివాస్, శోభన్‌బాబు, పురుషోత్తం , మోహన్ శర్మ, రామలింగేశ్వరశర్మ, అదిత్య, ప్రసాద్ శర్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు రుణాలు సకాలంలో ఇవ్వాలి

నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 24 ప్రభాతవార్త: జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ శాఖల పథకాలు, స్వయం ఉపాధియూనిట్‌లు, వ్యవసాయం, వాటి అనుబంధరంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అర్హులైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా బ్యాంకు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా సమావేశం నిర్వహించి, 2022-23 వార్షిక లక్ష్యాలు, ఇప్పటి వరకూ సాధించిన ప్రగతి పై జిల్లా అదనపు కలెక్టర్ బ్యాంకర్ లతో సమీక్షించారు.



# ఉరివేసుకొని విద్యుత్ లైన్‌మెన్ అత్మహత్య

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త: విద్యుత్ లైన్‌మెన్ ఉరివేసుకొని అత్మహత్య చేసుకున్న ఘటన మిర్యాలగూడ మండలం యద్గార్‌పల్లి గ్రామంలో వెలుగు చూసింది. కాగా శుక్రవారం మృతదేహానికి పోస్టుమారం నిర్వహించారు. రూరల్ పోలీసులు, బాధిత బంధువులు తెలిపిన వివరాల ప్రకారం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి విజయ్‌కుమార్(45) త్రిపురారం మండలం కామారెడ్డిగూడెంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా విద్యుత్ ప్రమాదాల వేళ నష్టపరిహారం చెల్లింపుతో పాటు ఇతర అర్థిక సమస్యలతో పాటు కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ప్యాన్‌కు ఉరివేసుకొని అత్మహత్మకు చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, రజిత, కుమారుడు, కుమార్తెలున్నారు.

# మాజీ సర్పంచ్ పద్మ మృతి



త్రిపురారం, నవంబర్ 25 ప్రభాతవార్త: మండలంలోని కామారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఈట పద్మ(42) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అయన వెంట టిఆర్ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగేందర్‌రెడ్డి, నాయకులు జితేందర్‌రెడ్డిలున్నారు.

# దరఖాస్తుల అహ్వానం

నల్లగొండ, నవంబర్ 25 ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో వివిధ పాఠశాలలు, కళాశాలలో వివిధ పోస్టుల నియామకానికి గాను దరఖాస్తులు అహ్వానించినట్లు నల్లగొండ రీజియన్ ప్రాంతీయ సమన్వయకాధికారి కె.లక్ష్మయ్య తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ త్రిపురారం, చందంపేట మినీ గురుకుల పాఠశాలలో ఔట్‌సోర్సింగ్‌ల ప్రతిపాదికన ఎఎన్ఎం పోస్టులకు స్థానిక గ్రామానికి చెందిన అర్హులైన గిరిజన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అదే విధంగా దేవరకొండ, దామరచర్ల గురుకుల పాఠశాల, కళాశాలలో స్టాఫ్ నర్సు ఉద్యోగంతో పాటు దేవరకొండలో మెస్‌మేనేజర్ ఉద్యోగాలకు దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు అయన తెలిపారు. 26.11.2022 నుండి దరఖాస్తు ఫారాలను తమ కార్యాలయం నుండి పొంది అర్హతల ధృవీకరణ పత్రాల జీరాక్సలను 3.12.2022 సాయంత్రం 5గంటల లోగా తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకై సెల్: 9121994903ను సంప్రదించాలన్నారు.

# మహాసభలను విజయవంతం చేయాలి

కట్టంగూర్, నవంబర్ 25 ప్రభాతవార్త




ఈనెల 27,28న మిర్యాలగూడలో జరగబోయే టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ, జిల్లా కార్యదర్శి ఎల్.సత్యనారాయణ చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి యందు పోస్టర్ ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి. యాదయ్య, మండల అధ్యక్షులు రామారావు, ఉపాధ్యక్షులు జయరాజు, సుజాత,ప్రధాన కార్యదర్శి నారాజు పవన్, కోశాధికారి వి. శ్రీనయ్య మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని పలు అభివృద్ధి పనులను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. మండలంలోని పరడ,అయిటిపాముల గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం, 50 లక్షలతో రోడ్డునిర్మాణము పనుల శంకుస్థాపన కార్యక్రమానికి నకరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగావిచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గత ఎనిమిదేండ్లుగా సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందన్నారు. రైతులకు నిరంతరం 24 గంటల కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రబుత్వం నిలిచింది అని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రతీ గ్రామంలోసీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రబుత్వం నిర్మిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిడిఓ పోరెండ్ల సునీత,సర్పంచి పుట్ట సృజనావెంకట్‌రెడ్డి, ఎంపిటిసి ఎడ్ల పురుషోత్తంరెడ్డి, మంగదుడ్ల వెంకన్న, జీడిమెట్ల ఉపేందర్‌రెడ్డి, బుడిగ సత్తయ్య, కొండ యాదయ్య, పోతరాజు వెంకన్న, చౌగోని నాగరాజు పాల్గొన్నారు.



## నకిరేకల్‌కు అధిక నిధులు

### ఎమ్మెల్యే చిరుమర్తి, రాజ్యసభ సభ్యులు బడుగుల

నకిరేకల్, నవంబర్ 25 ప్రభాతవార్త

నకిరేకల్‌లో అత్యాధునిక సౌకర్యాలతో నూతన హంగులతో దాదాపు 32 కోట్ల రూపాయలతో నిర్మాణం కాబోతున్న 100 పడకల ప్రబుత్వ హాస్పిటల్ నిర్మాణానికి, మరియు నకిరేకల్ మున్సిపాలిటీలో దాదాపు 22 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు హైవే రోడ్డు విస్తరణ పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,ఎంపీ రాజ్యసభ బడుగుల లింగయ్యయాదవ్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఈరోజు నకిరేకల్ పట్టణంలో 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం పనులు, మరియు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నకిరేకల్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు హాస్పిటల్ నిర్మాణం పనులు వేగంగా, క్వాలిటీతో చేపట్టాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.

సెంట్రల్ లైటింగ్ 3 నెలల్లో పూర్తి..రోడ్డు పనులను వేగంగా చేయాలని, ఒకవైపు గుంతల రోడ్డును ప్రొక్లినర్ తో తొలగించి కొత్త రోడ్డు నిర్మించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. మన తెలంగాణ లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటిసిలు మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, తరాల బలరామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, నవంబర్ 25 ప్రభాతవార్త

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించారు. గుండెపోటుతో మృతిచెందిన విద్యుత్‌శాఖకు చెందిన ఉద్యోగి యర్కల యాదయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం చిలకమర్రి ఆచారి మృతిచెందడంతో ఆయన మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్, మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహ, గుండు శేఖర్, గుండు పరమేశం, ఈసం లింగయ్య తదితరులు ఉన్నారు.

## డెలాయిట్ యూనివర్సిటీ క్యాంపస్ సందర్శన

భువనగిరి టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో డెలాయిట్ యూనివర్సిటీ క్యాంపస్‌ను 150 మంది జిల్లా విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం, చౌటుప్పల్ మండలాల ఆయా పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ వారి సౌజన్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్‌లలో ఒకటైన డెలాయిట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో యంగ్, యూత్ ఇంపాక్ట్ డే సందర్భంగా జిల్లా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, రోబోటిక్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం యూనివర్సిటీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డెలాయిట్ యూనివర్సిటి ప్రతినిధులు మాధవి, సాహిన్, ఇన్నోవేషన్ ప్రతినిధి సంయుక్త, జిల్లా సైన్స్ అధికారి భరణికుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శంకరయ్య, విశ్వనాథం, వనిత జ్యోతి, కవిత, లీలావతి, అరుంధతి, కల్పన, కీర్తి, శ్రీలత, లక్ష్మి, వెంకటేశ్వర్లు, పట్టాబి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

మోటకొండూర్, నవంబర్ 25 ప్రభాతవార్త :

సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మదుసూదన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సైబర్ నేరాల పట్ల ప్రజలకు ఏఎస్ఐ దేవేందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ మోసగాళ్ల బారి నుండి డబ్బులు పోగొట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాధని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని, బహుమతులు వచ్చాయని, లాటరీ తలిగిందని, లోన్‌లు ఇస్తామని, ఇతరాత్ర ఆశ చూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మేసేజ్‌లకు స్పందించరాధని అన్నారు. నేరాలు జరిగినచో 24 గంటలలోపు 100కు ఫోన్ చేసి వివరాలు అందించాలని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మదు, గ్రామ ప్రజలు రామస్వామి, రాములు, బస్వయ్య, సింహరాయలు, రవీందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మోటకొండూర్, నవంబర్ 25 ప్రభాతవార్త :



ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపిపి పైళ్ల ఇంధిరా సత్యనారాయణరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేర్చాలని గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి ఆద్వర్యంలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తుందన్నారు. ప్రజల సమస్యలను వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు, మార్కెట్ డైరెక్టర్లు, గ్రామ శాఖ అద్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొనపురి

వలిగొండ, నవంబర్ 25 ప్రభాతవార్త :



వలిగొండ మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్ చాంబర్ మీటింగ్ హాల్‌కు రూ.19 లక్షల వ్యయతో నిర్మించ తలపెట్టిన పనులకు శుక్రవారం మార్కెట్ కమిటి చైర్మన్ కొనపురి కవిత రాములు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు బొడ్డు ఎల్లయ్య, పోలెపాక సత్యనారాయణ, గౌరిశెట్టి అశోక్, కార్యదర్శి మంగ రమేష్, సిబ్బంది గరికపాటి బాస్కర్, ఎస్.నరేందర్, కె.నరేందర్‌రెడ్డి, వెంకటేశం, బుచ్చయ్య, ఆనంద్, మంగ, ఏఈ అశోక్, కాంట్రాక్టర్ పూర్ణచందర్‌రావు, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అద్యక్షులు ఎమ్మె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

అడ్డగూడూర్, నవంబర్ 25 ప్రభాతవార్త :

నవంబర్ 27న యాదగిరిగుట్టలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఏఐటియుసి 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభలను కార్మికులందరూ బారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతీ కార్యక్రమంలో బాగస్వాములు కావాలని కోరారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందని, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు మంజూరు చేయాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చేడె బిక్షం, పట్టణ కార్యదర్శి సుక్క ముత్తయ్య, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, తాపి కార్మిక సంఘం నాయకులు గుగ్గిల నర్సింహ, రైతు సంఘం మండల కార్యదర్శి చెడె వెంకన్న, ట్రాక్టర్ యూనియన్ కన్వీనర్ ముక్కాముల శ్రీకాంత్, బొలుగ సుదర్శన్‌రెడ్డి, సంకోటు యాదగిరి, చేడె ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన వితంతు పెన్షన్‌లు బోంచేసిన ఘనులు

### విషయం తెలిసి హైరానాచెందుతున్న అధికారులు
### సమగ్ర విచారణ కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు

*గుండాల, నవంబర్ 25 ప్రభాతవార్త :*




చనిపోయిన వితంతువుల, వృద్దుల పెన్షన్‌లను గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా బోంచేసిన ఘనుల వివరాలు ఆలస్యంగా మండలం లోని అనంతారం గ్రామంలో వెలుగు లోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే గత 10 నెలల క్రితం చనిపోయిన వితంతు, వికలాంగుల, వృద్యాప్య పెన్షన్‌లను చనిపోయిన తర్వాత బ్రతికున్నట్లే అధికారులను నమ్మిస్తూ దర్జాగా వారి పేరుమీది నుండి వచ్చే ఆసరా పెన్షన్ నిధులను బోంచేస్తున్న సంఘటన వెలుగులోకి రావడంతో మండలం లో తీవ్ర చర్చకు దారితీసింది. అనంతారం గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల లక్ష్మి నవంబర్ 19, 2020న చనిపోతే సెప్టెంబర్ 2022 వరకు బ్రతికి ఉన్నట్లు పెన్షన్ పట్వాడ చేసే నిర్వహకులు దర్జాగా ప్రతీ నెల ఆమె పేరిట వస్తున్న రూ.2016 నిధులను బోంచేస్తున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఇందిరాల యాదయ్య ఆగస్టు 19, 2021 చనిపోతే మార్చ్ 2022 వరకు బ్రతికున్నట్లే రికార్డులు సృష్టిస్తూ ఆమె పేరిట వచ్చే పెన్షన్ డబ్బులను నిర్వహకులు స్వాహ చేశారు. నాగుల సొక్కమ్మ అనే పెన్షన్ లబ్దిదారు జూన్ 2, 2022 చనిపోగా సెప్టెంబర్ 2022న చనిపోయినట్లు అధికారులను నమ్మిస్తూ ధర్జాగా ఆమె పూరిట వచ్చే పెన్షన్ డబ్బులను స్వాహ చేస్తున్నారు. ఆసరా పెన్షన్‌ల కింద మంజూరైన నిధులను చనిపోయిన పెన్షన్ లబ్దిదారుల వివరాలను దాచిపెడుతూ ప్రతీ నెల వేలాది రూపాయలు కుటుంబ సభ్యులకు తెలియకుండానే వారి పేరిట పెన్షన్ పంపిణి చేసే ధొరలు స్వాహ చేస్తున్నారు. ఈ గ్రామంలో గత 10 నెలలుగా కొంతమంది లబ్దిదారులు 10 నెలల క్రితం చనిపోయినా దర్జాగా నిధులను స్వాహ చేస్తున్నారు. వాస్తవంగా ఏ పెన్షన్ లబ్దిదారుడైనా చనిపోతే మరుసటి నెల నుంచే పెన్షన్‌ల మంజూరి నిలిచిపోతుంది. ఈ పెన్షన్‌ల స్వహ తతంగానికి పెన్షన్ లబ్ది దారుల వేలిముద్రలు పడడం లేదంటూ కుంటిచాకులు చూపి సదరు లబ్దిదారుల బదులు మెసెంజర్లను మండలస్థాయి అధికారుల నుంచి నియమించు కుంటున్నారు. వాస్తవంగా పెన్షన్ లబ్దిదారుల బయో మెట్రిక్ విషయంలో నమోదు కావాల్సి ఉంది. లబ్దిదారుల బదులు మెసెంజర్ల వేలిముద్రలు అధికారులు నమోదు చేయడంతో చని పోయిన లబ్దిదారుల పెన్షన్ డబ్బులను స్వహ చేయడానికి మార్గం గుమమయ్యింది. ఇటువంటి సంఘటనలు జిల్లాలో అనేక ప్రాంతాల్లో చోటుచేసుకున్నట్లు తెలుస్తుంది. జిల్లా ఉన్నతాధికారులు చనిపోయిన పెన్షన్ లబ్దిదారుల వివరాలను పెన్షన్ బట్వాడ రికార్డులతో విచారణ జరిపితే మరెన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఈ నిధుల స్వహ తతంగంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని అనంతారం గ్రామానికి చెందిన కొమిరె రవి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వారితో పాటు చీఫ్ పోస్ట్‌మాస్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## ఏఐటీయుసి 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

*అడ్డగూడూర్, నవంబర్ 25 ప్రభాతవార్త :*



నవంబర్ 27న యాదగిరిగుట్టలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఏఐటీయుసి 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభలను కార్మికులందరూ బారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతీ కార్యక్రమంలో బాగస్వాములు కావాలని కోరారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందని, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు మంజూరు చేయాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చేడె బిక్షం, పట్టణ కార్యదర్శి సుక్క ముత్తయ్య, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, తాపి కార్మిక సంఘం నాయకులు గుగ్గిల నర్సింహ, రైతు సంఘం మండల కార్యదర్శి చెడె వెంకన్న, ట్రాక్టర్ యూనియన్ కన్వీనర్ ముక్కాముల శ్రీకాంత్, బొలుగ సుదర్శన్‌రెడ్డి, సంకోటు యాదగిరి, చేడె ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ద్వితీయ మహాసభలు జయద్రపం చేయండి

*మోత్కూర్, నవంబర్ 25 ప్రభాతవార్త :*



మోత్కూర్‌లో ఈ నెల 26,27న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం ద్వితీయ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం మోత్కూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం అనేక మంది కూలీ కోసం భూమి పోరాటాల కేంద్రం కవులు, కళాకారులు, జానపద వృత్తి కళాకారులకు నిలయమైన మోత్కూర్‌లో ద్వితీయ మహాసభలు నిర్వహిస్తున్నామని వాటిని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, సిఐటియు మండల కన్వీనర్ సామ శ్రీనివాస్‌రెడ్డి, కూరెళ్ల నర్సింహ, దాడిపల్లి ప్రభాకర్, తాటి కరుణాకర్, కొంపల్లి గంగయ్య, మిర్యాల బాస్కర్, శివ, బుంగ సత్తయ్య, శ్రీను, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఆర్‌డి మహాసభల లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త :*



మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో వికలాంగుల హక్కుల సాధన కొరకు ఐక్య పోరాటాలకు సిద్దం కావాలని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా డిసెంబర్ 26,27 తేదిల్లో ఎన్‌పిఆర్‌డి అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ శుక్రవారం లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా ఎస్.ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వనం ఉపెందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని వికలాంగులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశం యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, నాయకులు పాటి సుధాకర్‌రెడ్డి, బొక్క ధర్మారెడ్డి, పక్కీరు దేవేందర్‌రెడ్డి, ముత్యాల మహిపాల్‌రెడ్డి, చిల్లర జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త :*



టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీమనపల్లి, కనుముక్కల, శివారెడ్డిగూడెం, గౌస్‌కొండ, రాంలింగంపల్లి గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అందేవిధంగా పైళ్ళ ఫౌండేషన్ ద్వారా ఇటీవల మరణించి బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశం యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు రాములు, పక్కీరుల లావణ్య దేవేందర్‌రెడ్డి, పీసర్ల మంజూల మహిపాల్‌రెడ్డి, కోట అంజిరెడ్డి, మండల నాయకులు పాటి సుధాకర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, కల్కురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెల కాపరి మృతి

*గుండాల, నవంబర్ 25 ప్రభాతవార్త :*



జీవాల మేత కోసం వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై గొర్రెల కాపరి మృతిచెందిన సంఘన శుక్ర వారం సాయంత్రం పెద్దపడిశాల గ్రామంలో చోటు చేసుకుంది. రావుల మల్లేశం(36) అనే రైతు జీవాల మేత కోసం అడవికి వెళ్లాడు. చెరువు సమీపంలో విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. మృతునికి బార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ రావుల మల్లేశం, ఎంపిటిసి కొర్న రమేష్, ఉపసర్పంచ్ బందెల ప్రమోద్‌లు జిల్లా కలెక్టర్‌కు విపక్తి చేశారు.

## ఘనంగా లక్ష పుష్పార్చన

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :*



పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం మహా గణపతి హోమం, మద్యాహ్నం 18 మెట్ల మహాపడిపూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం రాపోలు రాంచంద్రం, ఎన్నం శివ, మెరుగు గోపాల్, బొడిగె బాబు, జంగపురం వెంకటేశం, రాపోలు శ్రీను, భారత లవకుమార్, తండ వెంకటేశం, గుండు శ్రీరాములు, గోర్నాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

*ఆత్మకూర్(ఎం), నవంబర్ 25 ప్రభాతవార్త :*



మండలంలోని పాఠశాలల్లో అమలవుతున్న మద్యాహ్న బోజన పథకాన్ని కేంద్ర అధికారుల బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయం కల్పిస్తున్న విషయంపై విద్యార్థులను, ఉపాద్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.అర్లప్ప, డాక్టర్ అన్వర్ బాష, మండల విద్యాధికారి బి.లక్ష్మినారాయణ, ప్రధానోపాద్యాయులు అరవిందరాయుడు, బి.స్వప్న, జి.శ్రీను, ఎల్‌డిఏఎం వెంకటేశ్వర్లు, సిఆర్‌పిలు సత్తయ్య, నర్సయ్య ఉన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం

*మోటకొండూర్, నవంబర్ 25 ప్రభాతవార్త :*

మండల ప్రజలు ఈ నెల 26,27 తేదిల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండల ప్రజలు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసువాలని తహశీల్దార్ జ్యోతి మండల ప్రజలకు సూచించారు. బిఎల్‌ఓలు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని మండల ప్రజలకు సూచించారు.

# రైతు అభివృద్ధే దేశానికి శ్రీరామరక్ష

*గరిడేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణలో కెసిఆర్ పాలనలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మండలంలోని కీతవారిగూ డెంలో రాయినిగూడెం సహకారసంఘం పరిధిలో 96లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన గోదాంను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభ లో ఆయన పాల్గొని మాట్లాడుతు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంఘం పరిధిలో 15 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉంచుకునే సౌకర్యాన్ని కల్పిస్తు రై తులకోసం ఈగోదాంను నిర్మించినట్లు తెలిపారు. రైతు పక్షపాతిగా, రైతుల అభివృద్ధే రాష్ట్రానికి ఆసరాగా నిలుస్తుందని కెసిఆర్ వ్యవసాయ అభివృద్ధికోసం అహర్ని శలు శ్రామికుడిలా పనిచేస్తున్నారని తెలిపారు. ఈగోదాం ద్వారా రైతులు తాము పండించిన ధాన్యాన్ని అనుకూలమైన ధర లభించేంతవరకు నిల్వ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈప్రాంత రైతాంగం తమ అవసరాల ధృష్ట్యా ధాన్యం నిల్వకోసం ఈగోదాంను వినియోగించుకోవచ్చున్నారు. నియోజకవర్గ అభివృదే ధ లక్ష్యంగా ముందుకెళ్తున్న తమకి ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. నియ్జోకవర్గ అభివృద్ధిరి ఓర్వలేక ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోర్టులో కేసులు వేస్తు అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. ఎన్ని కేసులు వేసిన నియోజకవర్గ అభివృద్ధిని ఆపలేరన్నారు. 20 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధిని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో మూడేండ్లలో అభివృద్ధి చేసి చూపించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఏగ్రామం చూసినా అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనపిస్తుందన్నా రు. దాదాపు అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు వేసినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లగా కనీసం రోడ్డు సౌకర్యంలేని కోనాయిగూడెం గ్రామానికి నేడు రహదారి సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామం కూడ అభివృద్ధికి నోచుకోలేదని, నేడు గ్రామమంతా సిసి రోడ్లు వేసి అభివృద్ధి అంటే ఏమిటో చూపించినట్లు తెలిపారు. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తం ఎలాంటి ప్రిమియం చెల్లించకుండ రైతుభీమ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నా రు. 60 సంవత్సరాలులోపు రైతు ఎలాంటి పరిస్థితుల్లో చనిపోయినా ఆకుటుంబానికి 5లక్షల రూపాయలు భీమా చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పథకం అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా అమలు కావటం లేదన్నారు. రైతులకు మేలు చేస్తున్నట్లుగా చెప్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం రైతులకు ఎలాంటి ఉపయో గం లేదన్నారు. ప్రతి రైతు నుంచి ఇన్సూరెన్స్ పేరుతో కొంత డబ్బులు వసూలు చేసి ఆపథకం అమలు మాత్రం మండలం యూనిట్‌గా తీసుకోవడం వల్ల ఉపయోగం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అంటే ఒక రైతుకు నష్టం కలిగితే నష్ట పరిహారం చెల్లించకుండా యూనిట్‌గా తీసుకున్న మండలంలోని రైతులంతా నష్ట పోతేనే భీమా అందిస్తామనటం ఎంతవరకు సమంజసమన్నారు. ఈపథకం





పేరుతో రైతులకు ఏదో ఉద్ధరిస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తు రైతులను నిలువునా మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. సహకారం సంఘాల పరిధిలో విద్యార్థులకు రుణ సదుపాయం కావలంటే విలువగల ఇండ్లను జమానతుగా పెట్టాలని నిబంధనను సడలించి వ్యవసాయ భూముల ఆదారంగా రుణ సదుపాయం కల్పించాలన్న కొత్త నిబంధన తీసుకొచ్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సహకార సంఘాల బలోపేతం కోసం, రైతుల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాయినిగూడెం సహకారం సంఘం పరిధిలో నిర్మించిన గోదామును ఈప్రాంత రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, రాయినిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్ ముప్పారపు రామయ్య, కడియం వెంకటరెడ్డి, గ్రామసర్పచు కీత జ్యోతి, సర్వారం పిఏసిఎస్ ఛైర మ్న్ వీరంరెడ్డి శంభి రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజశ్రీ, ఎన్‌డిసిసిబి బిఎమ్ నలమాద రవికుమార్, రాయినిగూడెం సహకారసఘం సిఇవో కాత్రేవుల లక్ష్మయ్య, గోపాలకృష్ణ, కనకయ్య, అంజయ్య, అంతోనితో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్25,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్దే చేయడంతో పాటు ప్రతి ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు కోలాటాల నృత్యాలతో మహిళలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని కోదండపురం, అంగడిపేట, బాలాజీనగర్‌తండా గ్రామపంచాయతీలోని పలు ఆవాసాల గ్రామల్లోని రూ. 20 లక్ష్యలతో అభివృద్ధి పనులకు మన ఊరు-మన ప్రభుత్వం-మన ఎథకా లు కింద చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసేయందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసేయందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలు, చేస్తున్న అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్, రైత ఎభీమా, రైత ఎబంధు, కళ్యాణా లక్ష్మి, షాధీముభారక్, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు





లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ్మా, కోద ండపురం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, మా ర్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి, సర్పంచులు తోటకూరి పరమేష్, రమావత్, మేగావత్ పార్వతి వెంకన్న, శీలం శేఖర్‌రెడ్డి, మునగాల అంజిరెడ్డి, కల్గూరి శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, వెంకటేష్, ఎంపీటీసీలు మేగావత్ బన్సిలాల్, మద్దిమడుగు కళమ్మకర్ణయ్య, మైనం సంధ్యజానయ్య, బోయ సుదాకర్‌రెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ, మహేందర్,, శ్రీను, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో చేరికలు

*గరిడేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త*



మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు సింగిల్‌విండో మాజి వైస్ ఛైర్మన్ రేఖ సైదయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థలాన్ని కేటాయించాలని వినతి

*చిట్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త*

పెయింటర్ యూనియన్ భవన నిర్మాణానికి మున్సిపల్‌లో స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ ఛైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లను యూనియన్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు గండమల శ్రీను, జోగు శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు మెండే సైదులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, దాసరి నర్సింహ, యకరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వే పారదర్శకంగార్వహించాలి

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్25,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు వ్యవసాయ సాగు చేస్తున్న అర్హులైన రైతులకు పోడు భూమి పట్టాలు అందజేయడంలో చేపట్టే సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని పెద్దగట్టుతండాలో నిర్వహిస్తున్న పోడు భూముల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించి స్వీకరించిన పోడు భూముల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు ఆదేశించారు, మండల స్థాయిలో ఏర్పాటు చేసుకున్న బృందాలు అందరు సమన్వయంతో కలిసి సర్వే పనులను వేగవంతం చేయాలని అన్నారు, ఒకే కుటుంబంలో ఒక్క దరఖాస్తూ మాత్రమే పరిశీలించాలని, అటవీ భూములకు ఎలాంటి ఆటంకం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన పక్కగా చేపట్టాలని అన్నారు. మండలంలోని 2550 దరాఖాస్తులపై పరిశీలన ఈ నెల చివరి వరకు సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెద్దగట్టు గ్రామం పునరావాస కేంద్రం కావడంతో బీసీ కుటుంబాలకు పోడు భూముల అర్హత గతంలో తల్లిదండ్రుల పేరు మీద భూములు పట్టాలు ఉండగా ప్రస్తుతం వారి కుటుంబా కుమారులు దరఖాస్తు చేసుకున్నందున వాటిని కుడా పరిశీలించాలని గ్రామస్తులు కలెక్టర్ గారికి విన్నపించుకున్నారు.

## సబ్ జూనియర్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 25:*

సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు పీఏపల్లి మండలంలోని కోదండాపురంలో జరుగుతున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అర్. భూలోకరావు, జి.కర్తయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 16 సంవత్సరాల లోపు వయస్సు 2007 సంవత్సరంలో పుట్టిన వారు అర్హులని, బాలుర, బాలికల విభాగం 55 కేజీల బరువు కలిగి ఉండాలన్నారు. పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ అధార్‌కార్డు, పదవ తరగతి మెమో జీరాక్స్‌లను తమ వెంట తీసుకురావాలని తెలిపారు. మిగితా వివరాలకు 7032102301 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.